SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS.

ఆంధ్రపత్రిక

Regd. No H 506 FOUND' R. DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 51, సంచిక 321

విజయవాడ, శుక్రవారం 26-2-1965 THE ANDHRA PATRIKA MORNING * 6 పుటలు : 8 పైసలు

పైకో ప్రాణప్రదాం
పరిమళరోజ్ అగరు బత్తి
Mattupalli Samba Murthy
Arundelpet, Guntur 2.

కె. వీరోర్ గారి
ఆయుర్వేద
మహాభృంగరాజ తైలము
వెంట్రుకలను రాలనీయదు
శిరస్సును చల్లగా నుంచును

302264

సహ అధికారభాషగా ఇంగ్లీషుకొనసాగింపు: మార్పుప్రసక్తి లేదు

పార్లమెంటులో ప్రధాని ప్రకటన

"నెహ్రూ హామీలకు శాసన ప్రతిపత్తి. సర్వీస్ కమిషన్ పరీక్షలలో ప్రాంతీయ భాషల విషయం ఇంకా పరిశీలించాలి"

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23:

హిందీ అధికార భాష, ఇంగ్లీషును సహ అధికార భాషగాను కొనసాగించాలి అని ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నేడు లోక్‌సభలో ప్రకటించారు. దృఢమైన విధానానికి ఆధారభూతం కాగల ఈ మౌలిక నిర్ణయాలను ఏ విధంగాను మార్పుచేసే ప్రసక్తి లేదని ఆయన స్పష్టీకరించారు.

ప్రధాని ఈ విషయంలో, తాను అన్ని రాజకీయ పక్షాలను సంప్రదిస్తానని త్వరలోనే అఖిలపక్ష సమావేశానికి ఏర్పాట్లు చేస్తానని హామీ యిచ్చారు.

అత్యంత వివాదగ్రస్తమైన భాషాసమస్యను గురించి చర్చించిన ముఖ్యమంత్రుల సమావేశం నిర్ణయాలపై లోక్‌సభలో ప్రకటన చేస్తూ శ్రీ శాస్త్రి పై విధంగా అన్నారు.

శ్రీ శాస్త్రి ప్రకటనకు సభ్యులు హర్షధ్వానాలు చేశారు.

ఈ మౌలిక విధానాల కార్యాచరణలో ఉత్పన్నమైన సమస్యలను మాత్రమే పరిశీలించవలసి ఉన్నది. హిందీయేతర భాషాప్రజలకు ఇచ్చిన హామీలకు అనుగుణంగా 1963 సంవత్సరపు అధికారభాషా చట్టం సవరణ అవిధంగా పరిశీలించవలసిన సమస్యలలో ఒకటిగా ఆయన పేర్కొన్నారు.

ఈ సమస్యల పరిశీలనను చేపట్టాలని ముఖ్యమంత్రులు అంగీకరించారు.

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలలో ప్రాంతీయ భాషలను ప్రవేశపెట్టడం, కేంద్ర ఉద్యోగాలలో రాష్ట్రాలకు న్యాయంగా కోటాలు ఏర్పాటుచేయడంవంటి సమస్యలపై నిర్ణయాలు గైకొనేముందు తత్సంబంధమైన అంశాలన్నిటినీ, యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సహకారంతో సమగ్రంగా పరిశీలించాలని సూచించడం జరిగినట్లు శ్రీ శాస్త్రి పేర్కొన్నారు.

ముఖ్య మంత్రుల సమావేశ నిర్ణయాలకు అనుగుణంగా అవసరమైన చర్యలను కేంద్ర ప్రభుత్వం గైకొనగలదని శ్రీ శాస్త్రి వివరించారు.

శ్రీ శాస్త్రి తమ ప్రకటనలో యింకా యిలా పేర్కొన్నారు:—

త్రిభాషాసూత్రం అమలుజరుగుతున్న సరళిని ముఖ్యమంత్రుల సమావేశం సమీక్షించింది. ఈ సూత్రాన్ని సమగ్రంగా అన్ని రాష్ట్రాలలో అమలుజరపాలని సమావేశం నిర్ణయం గైకొన్నది. హిందీభాషా ప్రాంతాలలో హిందీ, ఇంగ్లీషు కాక తదితర భారతీయ భాషలలో ఒకదానిని దక్షిణాది భాషలలోనిదైతే మరీమంచిది—అధ్యయనం చేయడం వల్ల జాతీయ సమైక్యత దృఢతరం కాగలదు.

శ్రీ శాస్త్రి ప్రకటన పూర్తిపాఠం:

మిగతా 3 వ పేజీ చూడుడు

హిందీ వాదులపై కామరాజ్ అదుపు

తక్షణ నిర్ణయానికి పట్టుబట్టిన ఫలితమే తీర్మానం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25:

అత్యంత క్లిష్టంగా రూపొందిన సమస్యా పరిష్కారంలో కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ మరోసారి కృతకృత్యులైనారు.

ప్రధాన సూత్రాలపై "తక్షణమే" అంగీకారం కుదుర్చుకోవాలని ఆయన పట్టుదల చూపినందున కాలహరణపు ఎత్తులను అవలంబించేవారి ఆట కట్టింది. అంతేకాక భాషాసమస్యను పరిష్కరించే సూత్రాలను రూపొందించడంలో కాంగ్రెస్ కార్యవర్గానికి ఆయన పైఖరి తోడ్పడినది. క్రియులలు మొరార్జీ దేశాయ్, సుబ్రహ్మణ్యంలతోపాటు మరికొందరు సభ్యుల ఉపసంఘంద్వారా పరిష్కార పథకం రూపొందినది. హిందీయేతరభాషా

(మిగతా 5 వ పేజీ చూడుడు)

ఈ ఏడాది కొత్తగా 70 రైలు బళ్లు

రెండు వైద్యకళాశాలలు నెలకొల్పాలని రైల్వేశాఖ ఆలోచన: రాజ్యసభలో పాటిల్ వెల్లడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25:

అనుకోని ఖర్చులను ఎదుర్కొనే దృష్ట్యా పాసెంజర్ ఛార్జీలు, సరకుల రేట్లు, పెంచడం జరిగిందని రైల్వేల మంత్రి శ్రీ ఎస్ కె పాటిల్ రాజ్యసభలో రైల్వే బడ్జెట్‌పై చర్చకు సమాధానం చెప్తూ అన్నారు

ఈ ఏడాది, 70 దాకా కొత్త రైలు బళ్లను ప్రవేశపెట్టనున్నట్లు శ్రీ పాటిల్ ప్రకటించారు.

ప్రయోగాత్మకంగా రెండు వైద్య కళాశాలను కూడా 'రైల్వే'లు ప్రారంభించాలనుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు.

రైల్వే బడ్జెట్‌పై జరిగిన చర్చకు సమాధానమిస్తూ శ్రీ పాటిల్ పార్లమెంటు వంతెన మార్చి 1వ తేదీ నాడే తెరిగి ప్రారంభమవుతుంది అని ప్రకటించారు. అనుకున్నకంటే ఈ రామేశ్వరం బ్రిడ్జి మూడు మాసాలు ముందుగానే పూర్తి చేసిన ఇంజ

(మిగతా 3వ పేజీలోచూడుడు)

భాషాచట్టం సవరణకు కొన్ని వారాలుపట్టే సూచన

ముఖ్యమంత్రులతో కేంద్రం మరోసారి చర్చించే అవకాశం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25:

అధికార భాషా చట్టం సవరణలను తుదిరూపు కల్పించేలోగా ముఖ్యమంత్రులతో కేంద్రం తిరిగి సమాలోచనలు జరుపడం సంభవం.

ఈ కార్యక్రమాన్ని వీలైనంత త్వరలో ముగించాలని కేంద్ర ప్రభుత్వం అత్యుత్సాహపడుతున్నప్పటికీ, పరిశీలన కొన్ని వారాలైనా పట్టవచ్చునని ప్రస్తుత సూచనలవల్ల వ్యక్తమవుతున్నది. అందుచేత పార్లమెంటుప్రస్తుత సమావేశంలో ఈ సవరణలను ప్రవేశపెట్టే అవకాశం లేదు.

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలలో ఇంగ్లీషు, హిందీలతోపాటు, ప్రాంతీయ భాషలను ప్రవేశపెట్టాలని, కాంగ్రెస్ కార్యవర్గం చేసిన సూచనను అమలు జరపడానికి శాసనం అవసరమని భావించడం జరుగుతున్నది.

రాజ్యాంగాన్నికాని, అధికారభాషాచట్టాన్నికాని సవరించడాన్ని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీమతి సుచేతకృపలానీ తీవ్రంగా వ్యతిరేకించినట్లు తెలుస్తున్నది. హిందీ విషయమై దక్షిణప్రాంతాలవారికేమైనా భయం ఉన్నట్లయితే, శ్రీ నెహ్రూ హామీలను పొందుపరచిన తీర్మానాన్ని పార్లమెంటు ఆమోదించితే సరిపోతుందని ఆమె వాదించినట్లు తెలుస్తున్నది.

నాగభూమిలో కాల్పుల విరమణ గడువు పొడిగింపు

మోకోచుంగ్, ఫిబ్రవరి 25: నాగభూమిలో కాల్పుల విరమణ గడువును మరొక నెల వరకూ పొడిగించారు.

నాగవిద్రోహులతో అదివరలో కుదుర్చుకున్న కాల్పుల విరమణ వచ్చేనెల గడువు మార్చి 6తో ముగుస్తుంది.

"నాగభూమి శాంతిసంఘం సిఫార్సు అంగీకరించి నాగభూమి, అస్సాం గవర్నర్ శ్రీ విష్ణుసహాయ్ వచ్చేనెల గడువును మరొక నెలవరకూ— ఏప్రిల్ ఆరవ తారీఖు అర్ధరాత్రి వరకూ— పొడిగించారు" అని అధికార ప్రకటనలో పేర్కొన్నారు.

26-2-65 శుక్రవారంనుండి
మద్రాస్ - శ్రీకృష్ణ టాకీస్
శ్రీ వాణీ ఫిలిమ్స్
నాదీ ఆడజన్మే
తారాగణము:
సావిత్రి, జమున, ఎన్ టి రామారావు,
ఎస్. వి. రంగారావు రాజా, రమణారెడ్డి
డైరక్టర్: ఎ సి. త్రిలోకచందర్
నిర్మాత: ఎస్. వి. రంగారావు
స్టూడియో: ఎ. వి. ఎమ్.

అతి మూత్ర రోగులందరికీ ఉచిత సలహా

మూత్రము ద్వారా చక్కెర పెరుగుట "మెల్లిటస్" అతిమూత్రవ్యాధి. (Diabetes Mellitus) చక్కెరలేకుండ తరచుగా మూత్ర విసర్జన జరుగుట "ఇన్‌సిపిడస్" అతి మూత్రవ్యాధి (Diabetes Insipidus) అనబడును. అధిక ఆకలి, దాహము శరీరమంతా పోట్లు, బరువు తగ్గిపోవుట ఈ వ్యాధి యొక్క ముఖ్య చిహ్నములు. ఇవిగాక, చర్మవ్యాధులు, దురద, మూత్రకోశము, కాలేయము బలహీనమగుట మున్నగునవి గూడ పొడసూపవచ్చును. వీటికి వెంటనే తగుచర్య తీసికొనకున్నచో దృష్టిమాంద్యము, నిద్రలేమి, కీళ్లవాతము, మానసిక శారీరక శ్రమలయందు అయిష్టత మున్నగువాటికి దారి తీయ వచ్చును. ఇబ్బందులకిదిమూలకారణమగుచున్న రోగులు, ఇన్‌జెక్షన్లు, కఠిన పథ్యములు, ఉపవాసములు చేయుండ కేవలం వ్యాధిని నివారణ చేసుకొనుటకు తగిన ఉచిత వైద్యసలహా కొరకు మాకు వ్రాయవచ్చును. మింటిదోసుండే మాకు వ్రాయండి

VENUS LABORATORIES (V.P) P. O. Box No. 587 CALCUTTA-1.



కావలెను

సౌంట్ గుమాస్తాలు కావలెను పేరికి గ్యాస్ పేపరు సంస్థలయందు గడ పనిచేసిన అనుభవమున్న ప్రత్యేకయోగ్యతగా గుర్తింపబడును. తెలుగులో కూడా ప్రవేశము గలవారికి ప్రాధాన్యత మావబడును. వెంటనే దరఖాస్తు, క్రింది అడ్రసుకు పంపగోరడమైనది.

పోస్టు బాక్సు నెం. 212,
C/o ఆంధ్ర పత్రిక, మద్రాస్-1

తెల్లమచ్చలు

మా ప్రఖ్యాతి వహించిన 'డాగ్‌సాఫా' ప్రత్యేక ఔషధము తెల్లమచ్చలను సుఖముగాపోగొట్టుటలో 1925 నంగి నుండి ప్రఖ్యాతివహించియున్నది. మూడురోజులు వాడినంతనే మచ్చల తెలుపుదనం,అపైన కొన్నిరోజుల్లోనే పూర్తిగా దాగుచేయు శక్తిగలదు. ఉచితంగ ఒక పాకెట్ మరద ఇవబడును వకలుసుచూచి మోసపోకండి

ASHOKA TREATMENT CENTRE
P. O Katri Sarai (Gaya)

దక్షిణ రైల్వే - ప్రకటన

1965 మార్చి 1 వ తేదీనుండి పాంబన్ రైలువంతెన రాకపోకలకు ఉపయోగించబడుచున్నది గావ మండపం—పాంబన్ పైన్రి సర్వీసు నిలుపుదల చేయబడును. ఆదేతేదీనుండి రామేశ్వర ద్వీపమునకు పరాసరి రాకపోకలు కూడా ప్రారంభింపబడును. మరియు రామేశ్వరము, తంగచ్చి మడం, పాంబన్ స్టేషనులకు పాసింజరు, ఇతర కోచింగ్, సరకుల రాకపోకలు యుధా ప్రకారము రైలు మార్గముమీదుగా, రామేశ్వర ద్వీపమునకు, భూభాగమునకు సరాసరి రైలు ప్రయాణపు రాకపోకలు నిలుపుదల చేయుటకు ముందున్న ప్రకారమే ఛార్జీలు, రేట్ల విధింపబడును, జరుపబడును.

మద్రాస్
23—2—65. } జనరల్ మేనేజరు

1965 - 66 లో ఉన్నత విద్యకొరకు
ఫ్రెంచి ప్రభుత్వ స్కాలర్‌షిప్స్

సైన్సులో పేర్కొనబడిన ప్రణాళికక్రింద పోస్ట్‌గ్రాడ్యుయేట్‌స్థాయిలో ఉన్నతవిద్య పరిశోధనకొరకు 1965—66లో ఇవ్వబడే స్కాలర్‌షిప్స్‌కొరకు భారత జాతీయులనుండి పిలిచాడ్ బ్రాంచెస్ ఆఫ్ సైన్సెస్ టెక్నాలజీ, బయాలజీ, మెడికల్ సైన్సెస్, వెటరినరీ సైన్సెస్, అగ్రికల్చర్, ఆర్కిటెక్చర్, ఫైన్‌ఆర్ట్స్, ఫ్రెంచి లాంగ్వేజ్ & లిటరేచర్ ఓరియంటల్ స్టడీస్, ఫిలాసఫీ&యాంత్రోపాలజీ, హిస్టరీ, జాగ్రఫీ, ఏకానమిక్స్ అండ్ లా, ఎడ్యుకేషన్, మాథమాటిక్స్, ఎస్టాటిస్టిక్సులలో దరఖాస్తులు ఆహ్వానింపబడుచున్నవి.

విలువ : ప్రతి స్కాలర్‌షిప్ విలువ.

(i) మెయింటెనెన్సు అలవెన్సు నెల ఒక్కింటికి 480 ఫ్రాంక్స్(దాదాపు రు. 466)
(ii) ప్రత్యేకమతికొరకు అలవెన్సు (నెలకు కిరాయి100 ఫ్రాంక్స్‌మించివున్నట్లయితే)
(iii) ఉచిత ట్యూషను
(iv) ఉచిత వైద్య సహాయము, చికిత్స, మరియు
(v) ఫ్రాన్సునుండి ఇండియాకు సీ-ప్యాసేజ్‌ఇండియానుండి ఫ్రాన్సుకుంయ్యే ప్రయాణపు ఖర్చులు ఎన్నికయిన అభ్యర్థులుగాని వారి యజమానులుగాని భరించాల్సివుంటుంది. పెక్షెన్ కమిటీచే యోగ్యులుగా నిర్ణయింపబడిన మొదటి ఎనమండుగురు అభ్యర్థులు ఇండియానుండి ఫ్రాన్సుకు సెకండ్‌క్లాసిస్టు క్లాస్ సీ ప్యాసేజి పొందగలరు.

కాలపరిమితి : ప్రతి స్కాలర్‌షిప్ కాలపరిమితి ఎనిమిదినుండి తొమ్మిదినెలవరకు వుంటుంది. రెండవ సంవత్సరం కూడ పొడిగింపబడవచ్చును.

వయోపరిమితి : 1 వ సెప్టెంబరు 1965 నాటికి అభ్యర్థుల వయస్సు 30 సంవత్సరాలకు మించి ఉండరాదు.

విద్యార్హతలు : ఆ యా విషయాలకై దరఖాస్తులు పెట్టుకొనే అభ్యర్థులకు ఆయా విషయాలలో 'ఇన్‌ఫర్మేషన్ సర్క్యులర్'లో పేర్కొనబడిన ప్రకారం కనీస విద్యార్హతలు వుండాలి.

నిర్దేశింపబడిన దరఖాస్తు ఫారములు పూర్తిగా నింపబడి సంపబడుటకు ఆఖరుతేది 25 వ మార్చి, 1965. నిర్దేశింపబడిన దరఖాస్తు ఫారములయ్యి, అన్నివిధాల పూర్తిగా నింపబడి, పైన సూచించిన ఆఖరు తేదీలోపుగా పంపబడినచో దరఖాస్తుల అడ్వాన్సు కోటు కూడా స్వీకరించబడును.

దరఖాస్తు ఫారంకొరకు, ఇన్‌ఫర్మేషన్ సర్క్యులర్, ఇత్యాదులకొరకు స్టాంపువేయని స్వంత చిరునామాగల కవరు (23 x 10 సెం.మీ.) జతపరచి ఈ క్రింది చిరునామాకు వ్రాయండి. వీ విషయంకొరకు దరఖాస్తు ఫారం కోరుచున్నారో సూచించండి :

Ministry of Education, Government of India,
Section CS. I, Curzon Road Barrocks Block 'A',
NEW DELHI-1

DA 64-659

దక్షిణ రైల్వే. గుంతకల్లు డివిజన్

టెండరు నోటీసు నెం. 1/65

ఈ క్రింది పెక్షనులో తేది 1—4—1965 నుండి 31—3—1966 వరకు ప్రాగువుడు 1/2"కంటె తక్కువ పరిమాణమున్న సిండర్సు కలిపివున్న నిల్వబొగ్గు బూడిదను తరిదుపేసి, తిసికొవ్వుటకు డివిజనల్ సూపరింటెండెంట్ వర్క్సు, దక్షిణరైల్వే, గుంతకల్లు,వారిచేత వేరు వేరుగా సీలుచేసిన టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లను తేదీ 10—3—1965 మ. 3 గంటలకు రేక అంతకుముందుగా చేరునట్లు పంపవలెను.

పెక్షను	పాడ్డు	ధరావతుసొమ్ము
		రు.
1.	అరక్కోణం (వదలి)నుండి రేణిగుంట (వదలి) వరకు ...	1,000
2.	రేణిగుంట (వదలి) నుండి గూడూరు (వదలి) వరకు ...	1,000
3.	రేణిగుంట స్టేషన్ పాడ్డులు ...	3,000
4.	రేణిగుంట వదలి నుండి నందలూరు (వదలి) వరకు ...	1,000
5.	నందలూరు స్టేషన్ పాడ్డులు ...	1,000
6.	నందలూరు వదలి నుండి కమలాపురం (కలిసి) వరకు ...	1,000
7.	కమలాపురం వదలి నుండి రాయలచెరువు (వదలి) వరకు ...	1,000
8.	రాయలచెరువు కలిసి నుండి గుంతకల్లు (వదలి) వరకు ...	1,000
9.	గుంతకల్లు వదలి నుండి రైచూరు (వదలి) వరకు ...	1,000
10.	రైచూరు స్టేషన్ పాడ్డులు ...	2,000
11.	గుంతకల్లు వదలి నుండి ధర్మవరం (కలిసి) వరకు ...	2,000
12.	బొమ్మసముద్రం (కలిసి నుండి తిరువతి తూర్పు (కలిసి) వరకు మరియు పాకాల స్టేషన్ పాడ్డులు వదలి ...	2,000
13.	పాకాల స్టేషన్ పాడ్డులు ...	2,000
14.	పాకాల వదలి నుండి ములకలచెరువు (కలిసి) వరకు ...	1,000
15.	ములకలచెరువు వదలి నుండి ధర్మవరము (వదలి) వరకు ...	1,000
16.	గుంతకల్లు వదలి నుండి కుడతిని (కలిసి) వరకు ...	1,000
17.	కుడతిని (వదలి) నుండి పోస్పేట (వదలి) వరకు ...	1,000
18.	పోస్పేట స్టేషన్ పాడ్డులు ...	1,000
19.	పోస్పేట వదలి నుండి కొత్తూరు (కలిసి) వరకున్ను రామగిడ్ కలిసి నుండి శివపల్లి (కలిసి) వరకున్ను ...	1,000
20.	బళ్లారి వదలి నుండి రాయదుర్గం (కలిసి) వరకు ...	1,000
21.	గుంతకల్లు వదలి నుండి ద్రోణాచలం (కలిసి) వరకు ...	2,000
22.	ద్రోణాచలం వదలి నుండి నంద్యాల కలిసి వరకు ...	2,000
23.	నంద్యాల (వదలి) నుండి దొనకొండ (వదలి) వరకు ...	2,000

ఒక్కొక్క టెండరు ఫారము పెట్టు ఖరీదు రూ. 5 — ఇది తిరిగి యివ్వబడదు.

డివిజనల్ పే మాస్టర్, దక్షిణరైల్వే, గుంతకల్లు లేక యీ డివిజన్‌మీది ఏ స్టేషన్ మాస్టరునకుగాని టెండరు ఫారముల ఖరీదుక్రింద రు. 5 — చెల్లించి, పొందిన రశీదును దాఖలుపర్చి, టెండరు ఫారములు, ఇతర వివరములు, డివిజనల్ సూపరింటెండెంటు(వర్క్స్), దక్షిణరైల్వే, గుంతకల్లు వారినుండి పొందవచ్చును.

1. డివిజనల్ పే మాస్టర్, దక్షిణరైల్వే గుంతకల్ వారికి టెండరు ఫారము ఖరీదును చెల్లించుటకు ఆఖరుతేదీ, కాలము } 8—3—65 12—30 గం.
2. డివిజనల్ సూపరింటెండెంట్, (వర్క్స్) దక్షిణరైల్వే, గుంతకల్ వారిచే టెండరుఫారములు జారీయుచేయుటకు ఆఖరుతేది, కాలము } 8—3—65 సా. 4 గం.
3. డివిజనల్ పే మాస్టర్, దక్షిణరైల్వే, గుంతకల్ వారికి ఎర్నెస్టు సొమ్మును చెల్లించుటకు ఆఖరు తేది, కాలము } 8—3—65 మ. 3 గం.

టెండరులు తెరువబడు తేది, కాలము : 10—3—65 సా. 3—30 గం.

ఆఫీస్ ఆఫ్ ది డివిజనల్ సూపరింటెండెంట్, దక్షిణరైల్వే. గుంతకల్లు. 18—2—65. } డివిజనల్ సూపరింటెండెంటు, గుంతకల్లు.

కనుపూరు కాల్వకు రూ25లక్షలమంజూరు

పటుమటులంక పంపింగ్ స్కీముకు రు 7 19లక్షలు: ప్రస్తుతానికి 20 వేలు కేటాయింపు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాదు, ఫిబ్రవరి 25

కనుపూరు కాల్వకు రాష్ట్రప్రభుత్వం 1965 - 66 బడ్జెట్టులో 25 లక్షల రూపాయల కేటాయించింది పటుమటులంకి పంపింగ్ పథకానికి ఏడు లక్షల 19 వేల రూపాయలకు అంచనా వేసి ముందు 20 వేల రూపాయలను మంజూరు చేశారు.

అనంతపురంలో కోళ్ళ అభివృద్ధి పథకం క్రింద, జరుగుతున్న ఏడాదికి అదనంగా మూడు లక్షల 42 వేల రూపాయల ఖర్చు కాగలదని అంచనా వేసి, బడ్జెట్టులో ఒక లక్ష రూపాయలను మంజూరు చేశారు. అలాగే తూర్పుగోదావరి జిల్లా గన్నవరం కాల్వమీద వంతెన నిర్మాణానికి మూడు లక్షల రూపాయలు అంచనా వేసి ఒక లక్ష రూపాయలను కేటాయించారు.

కర్నూలు డివిజన్‌లో కోడుమూరు—వెల్దుర్తి రోడ్డుపై ఇంద్రావతి నదిపై

నాతండ్రిగారైన పసుమర్తి సుబ్బారావు చౌదరిగారు 18-2-65 న స్వర్గస్థులైనారు. పెద్ద కర్మ 4 3 65 న జరుగును.
కమిడి పరిదాసి పసిద్, 2వ లైను, శివపేట, గుంటూరు.

బస్సులు అమ్మబడును

వక్కగా పనిచేస్తున్న 1961, 1962 ఫోర్ మోడల్ రెండు బస్సులు అమ్మకము కు గలవు. వలసినవారు : పోస్టు బాక్సు నెం. 46, రోడ్-1 కు వ్రాయవలెను.

ఆగ్నేయ రైల్వే - టెండరు

పాసింజరు సర్వీసులకు అదనపు పనులు కలిగించుటకుగాను వాల్తేరు యార్డు రీమాడలింగు పనులు చేయుటకై అనుభవజ్ఞులైన కంట్రాక్టర్లనుండి సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి. డిపాజిట్టు మొత్తము రు. 18000/— టెండర్లు ఈ క్రింది సంతకముదారు ఆఫీసులో 20.3.65 తేదీన మ. 3 గంటలవరకు అందుకొనబడి, అదేదినం బహిరంగముగా తెరువబడును. టెండరు ఫారములు (ఇతరులకు మార్చకూడదని) మరియు ఇతర వివరములు ఈ క్రింది సంతకముదారు నుండి 25.2.65 తేదీనుండి పెట్టు ఒక టికి రు. 5/— వంతున రొకము చెల్లించి పొందవలెను. (ఈ సొమ్ము తిరుగు జమరాదు.)
టెండరు ఫారములు. తెరువబడు దినమున, సదరు ఫారములు అమ్మబడవు.

డివిజనల్ సూపరింటెండెంటు
(ఇంజనీరింగ్ వాల్తేరు.

వంతెనను నిర్మించడానికి అయిదు లక్షలరూపాయల వ్యయం కాగల అంచనాలను తయారు చేశారు. కాని బడ్జెట్టులో దానికి పదివేల రూపాయలను మాత్రమే మంజూరు చేశారు.

వాయుడుపేట, పుత్తూపేట ప్రక్క రాస్తా వేయడానికి మూడు లక్షల రూపాయల మేరకు అంచనాలను రూపొందించి, ఈ ఏడాదికి 25 వేలను కేటాయించారు.

కొడవలూరు—బుచ్చిరెడ్డిపాలెం రోడ్డు మీద 6/8 మైలుదగ్గర వంతెన నిర్మాణానికి 150 వేల రూపాయలను అంచనా వేసి 1965—66 సంవత్సరానికి 50 వేల రూపాయలను కేటాయించారు.

పెదమూరనుంచి, వాయేరు రాస్తాపై వంతెన నిర్మాణానికి, అయిదు లక్షల రూపాయలను అంచనా వేసి ఈ ఏడు పదివేల రూపాయలను మంజూరు చేశారు.

హైదరాబాద్‌లో విద్యాశాఖ సంచాలక్ కార్యాలయంలో శిక్షణ కళాశాల భవనాలకు 4,37,000 రూపాయలను కేటాయించారు.

రాష్ట్రంలో సెకండరీ పాఠశాలల భవనాలకు 9,28,000 రూపాయలు, భూమి సేకరణకు 3,26,000 రూపాయలు, ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్ కళాశాల భవనాలకు నాలుగు లక్షల రూపాయలు, కోరుకొండ సైనిక కళాశాలకు ఆరు లక్షల రూపాయలను కేటాయించారు.

రెండు ఆర్ట్స్, సైన్స్ కళాశాలల వసతి గృహాలకు పదిలక్షల రూపాయలను మంజూరు చేశారు.

కనుపూరుకాల్వకోసం 1965—66 బడ్జెట్టులో 25 లక్షల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. 1964—65లో 15 లక్షలకు అంచనాలు వేసి, అదనపు అంచనాలను రూ. 10,00,000 చేశారు.

సీతానగరం ఆనకట్ట పథకానికి 40 వేల రూపాయలు, మల్లిమడుగుకు 10 వేల రూపాయలను మంజూరు చేశారు.

కొత్తబడ్జెట్టులో ఆ యా పథకాలకు ఈ క్రింది మొత్తాలను కేటాయించారు.

ఎగువపెన్నా ప్రాజెక్టు—రు. 1,05,000
బైరవానితిప్ప—రూ. 3,07,000, తుంగభద్ర దిగువ కాల్వ—రూ. 30,75,000, తోగిగడ్డవంపింగ్‌పథకం—రూ.9,38,000
పాలేరు—బిట్రగుంట సరఫరా కాలువ—రూ. 1,08,000, జిల్లెపల్లి ప్రాజెక్టు—రూ. 1,00,000, లక్కపూర్ ప్రాజెక్టు రూ. 11,05,000, తుంగభద్ర ఎగువ కాలువ—రూ. 4,27,85,000, రాజోలి బండ మళ్ళింపుకాల్వ—రూ. 25,01,000.

కోయిలసాగరం—రూ. 12,000, కజెం ప్రాజెక్టు —రూ. 15,00,000, పోచంపాడు ప్రాజెక్టు—రూ. 1,36,56,000, పట్టిగడ్డ ప్రాజెక్టు—రూ. 6,76,000, వరాహ రిజర్వాయర్—రూ. 4,16,000, తాండవ రిజర్వాయర్—రూ. 2,43,000, కళ్యాణి రిజర్వాయర్—రూ. 1,00,000, జంగారేరు ప్రాజెక్టు—రూ. 1,00,000, స్వర్ణముఖి ప్రాజెక్టు—రూ. 26,00,000, పెరివాగు ప్రాజెక్టు—రూ. 4,00,000, రామడుగు ప్రాజెక్టు—రూ. 3,01,000, పింఛా ప్రాజెక్టు—రూ. 1,09,000, వంశధార ప్రాజెక్టు—రూ. 1,00,000, వరదరాజస్వామి ప్రాజెక్టు—రూ. 4,00,000, దెంకాడ ప్రాజెక్టు— రూ. 6,00,000, నల్లవాగు ప్రాజెక్టు—రూ. 13,00,000, పంపా జర్వాయర్—రూ. 2,51,000, కోటి రిల్లవాగు ప్రాజెక్టు —రూ. 4,50,000.

ప్రకాశం బరాజి రెగ్యులేటర్ పథకం క్రింద రూ. 1,89,000 రూపాయలను కేటాయించారు.

రహదారులకు కేటాయింపులు

నల్లగొండ డివిజన్‌లో నిమ్మకల్లు నుంచి దర్నాలపల్లికి, అక్కడనుంచి వెలిగొండుకు రహదారి వేయడానికి రాష్ట్ర ప్రభుత్వం 20 లక్షల రూపాయలను అంచనా వేసి 1965—65 బడ్జెట్టులో నాలుగు లక్షలను కేటాయించింది. 1964—66 లో రూ. 1,05,000 అదనపు అంచనాలు వేసి 20 వేల రూపాయలను మంజూరు చేశారు.

హైదరాబాద్ డివిజన్‌లో గట్టుకేసరి నుంచి, ప్రతాపసాగరం దగ్గరకు 22 మైళ్ళు రహదారిని వేయడానికి 29,42,000 రూపాయలు అవుతుందని అంచనావేసి 1965—66 బడ్జెట్టులో వేయి రూపాయలను మాత్రం లాంచనంగా ద్రవ్యాన్ని మంజూరు చేశారు.

ఖమ్మం డివిజన్‌లో ఎర్రుపాలెం రైల్వే స్టేషన్ నుంచి, జమలాపురం వరకు రహదారి నిర్మాణానికి అయిదు లక్షల రూపాయలు ఖర్చు వుంటుందని నిర్ణయించి, 1965—66లో మూడు లక్షల రూపాయలను కేటాయించారు.

సికిందరాబాద్—కుకుట్‌పల్లి రహదారిని మరమ్మత్తు చేయడానికి 44 లక్షల రూపాయలను అంచనావేసి 1965—66 కు ఎనిమిదిన్నర లక్షలను మంజూరు చేశారు.

అసిఫాబాద్ స్టేషన్‌నుంచి సిర్పూరుపోయే త్రోవలో పెద్దవాగుపై వంతెనకు 20 లక్షల రూపాయలను అంచనా వేసి కొత్త బడ్జెట్టులో లక్ష రూపాయలను కేటాయించారు.

ఖమ్మం డివిజన్‌లో మధిర—ఎంగపాలెం రహదారిలో కట్లేరునదిపై వంతెన నిర్మాణానికి 12 లక్షల రూపాయలను అంచనావేసి ఈ ఏడాదికి లక్షరూపాయలను మంజూరుచేశారు.

వనపర్తి—రంగపూరు రహదారి మరమ్మత్తుకు 4,40,000 రూపాయల అంచనాకాగా, ప్రస్తుత సంవత్సరానికి 50 వేల రూపాయలను కేటాయించారు.

కరీంనగర్‌జిల్లాలో వేములవాడ వెళ్లే దారిలో రాస్తాలు వేయడానికి 7,17,000 రూపాయలను అంచనావేసి 1965—66కు రెండున్నర లక్షల రూపాయలను కేటాయించారు. క్రిందటేడు రెండు లక్షలను మంజూరు చేశారు.

రాజధాని వార్తలు

పంచాయతీరాజ్ మంత్రి డాక్టర్ ఎం. ఎస్. లక్ష్మీ నరసయ్య ఈ 18 వ తేదీన నిజామాబాదు జిల్లాలో పర్యటించారు. జిల్లా కలెక్టరు శ్రీ బయకర్ పి. జాన్సన్, జిల్లా పరిషత్ ఉపాధ్యక్షుడు శ్రీ మణీశ్వరరావు ఆయనకు స్వాగతం చెప్పారు.

మంత్రి ఆ మర్నాడు వజ్జీయట్ పల్లి గ్రామానికి వెళ్లారు. ఆయన వెంట జిల్లా కలెక్టరు ఉన్నారు. ఆ గ్రామంలో మూడువేల ఖర్చుతో నిర్మించిన ప్రాథమిక పాఠశాల భవనానికి మంత్రి ప్రారంభోత్సవం జరిపారు.

శ్రీ లక్ష్మీనరసయ్య గిచ్చిపల్లి పంచాయతీ సమితి కార్యాలయాన్ని కూడా సందర్శించారు.

* * *

హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ వార్షిక వ్యాయామ ప్రదర్శనం మార్చి ఆరవతేదీన సాయంత్రం, రాష్ట్ర ఆర్థిక మంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి అధ్యక్షతను జరుగుతుంది. ఈ పాఠశాల ఆటల పోటీల ఫైనల్స్ ఈ 28 తేదీ సాయంత్రం జరుగుతాయి. గవర్నర్ శ్రీ పట్టంతానుపిళ్లై కార్యక్రమానికి అధ్యక్షత వహించి, బహుమతులు పంచి పెడతారు.

* * *

హయత్‌నగర్‌లో ఈ 18 వ తేదీ నుంచి 20వ తేదీ వరకూ పంచాయతీ సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంలో ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు, శిశుప్రదర్శనలు, పశు ప్రదర్శనలు ఏర్పాటయ్యాయి. పంచాయతీరాజ్ మంత్రి డాక్టర్ ఎం. ఎస్. లక్ష్మీ నరసయ్య బహుమతులు పంచి పెట్టారు. చివరిరోజు కార్యక్రమానికి జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ ఎం. బీజ రెడ్డి అధ్యక్షత వహించారు.

ఉత్తమ పంచాయతీకీ, వ్యవసాయంలో మంచి అభివృద్ధి సాధించిన గ్రామానికీ,బాగా పరిశుభ్రంగా ఉన్న గ్రామానికీ, ఉత్తమ యువజన క్లబ్‌కు, ఉత్తమ మహిళా మండలికీ, మంచి వసతులు కల్పించిన పంచాయతీకీ, ఉత్తమ రైతుకు కూడా బహుమతులు పంచి పెట్టబడ్డాయి. మంత్రి, సభాధ్యక్షుడు, ఈ సమ్మేళనాన్ని నిర్వహించినందుకు పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ కె. ప్రభాకరరెడ్డిని అభినందించారు.

* * *

హైదరాబాద్‌లోని సాగర్ టాకీస్ పని వారికి, యజమానులకు మధ్య ఏర్పడిన పారిశ్రామిక వివాదాన్ని రాష్ట్ర ప్రభుత్వం, హైదరాబాదులోని కార్మిక న్యాయస్థానం విచారణకు నివేదించింది.

రహదారులకు కేటాయింపులు

హైదరాబాదు, ఫిబ్రవరి 24 : రాజధాని నగరంలో మంత్రుల నివాస భవనాలకు క్రింద 1965—66 బడ్జెట్‌లో 3,64,000 రూపాయలు కేటాయించబడింది.

ముఖ్య మంత్రి, ఇతర మంత్రుల భవనాలకు వేది లక్షలు అంచనా వేశారు. 1963 64లోఇందుకు 1,87,134రూపాయలు, 1964—65 రూ.8,00,000లు కేటాయించారు, 1964—65లో తిరుగు అంచనాలు రు 4,50,000 లు.

ఆకాశవాణి

శనివారం: ఫిబ్రవరి 27:

హైదరాబాద్-ఎ

405.4 మీ

ఉ. 6—30 సుప్రభాతం 6—45 భక్తిరంజని 6—55 సూక్తి ముక్తావళి 7—15 సంకీర్తనం 7—30 డి. కె. పట్టమ్మాళ్ 8—15 విజయవాడ వలె, మ. 11—45 మాధ్యమిక పాఠశాలలకు(ఉర్దూ) 12—15 బి వలె 12—30 కార్మికుల కార్యక్రమము 1—00 రేడియో కళాశాల 1—30 పురవల్లరి 1—40 హిం. వా. 2—00 సుగర సంగీతం 2—10 ఉ. వా. 2—20 పహాల్ పహాల్ 3—00 కన్నడ శ్రోతలకు 3—15 మరాటీ శ్రోతలకు 3—30 బాలానందం, సా. 6—00 స్థానిక వార్తలు 6—15 ప్రస్తుతాంశం 6—20 బి వలె 7—15 బి వలె 7—30 చిత్రసీమ 7—45 నాటిక 8—00 బి వలె 8—20 ప్రవచనం (ఉర్దూ) 8—45 ఈ మానవపాట 8—50 విరామ సంగీతం 9—15 ఉ. వా. 9—30 ఆ. భా. సంగీత కార్యక్రమం 11—05 ప్రసారసమాప్తి.

హైదరాబాద్-బి

కిడిసి
265.5 మీ(1130 కిలోసై)

విశాఖపట్నం

322.6 మీ(930 కిలోసై)

సా. 6—00 నుండి రా. 9—30 వరకు

ఉ. 6—30 ఎ వలె 8—00 ఎ వలె; మ. 11—45 క్లారినెట్ 12—30 ఎ వలె 2—01 ఎస్. ఎస్. సుబ్బులక్ష్మి 2—30 శ్రీ వెంకటేశ్వర కల్యాణం 3—30ఎ వలె;సా. 6—00 ఎ వలె 6—20 గ్రామస్థుల కార్యక్రమం 7—15 గ్రామస్థుల కార్యక్రమం 7—30 ఎ వలె 8—00 క్లారినెట్ 8—45 ఎ వలె 9—15 జానపద గేయాలు 9-30 ఎ వలె 11—05 ప్రసార సమాప్తి.

విజయవాడ

(357.1 మీ)

ఉ. 6—30 శుభోదయం 6—45 భక్తిరంజని 6—55 సూక్తిముక్తావళి 7-15 సంగీత శిక్షణ 8—15 ప్రాంజలి 8—30 డి. పాండురంగరాజు;మ. 12—30 కార్మికుల కార్యక్రమం 1—00 రెడియో కళాశాల 1 30 వార్తలు—వ్యాఖ్యలు 1 40 హిం. వా; సా. 6—00 స్థానిక ప్రకటనలు 6—15 ప్రస్తుతాంశం 6—20 గ్రామస్థుల కార్యక్రమం 7—15 గ్రామస్థుల కార్యక్రమం 7—30 దేవాలయ శిల్పం 7—40 పల్లెపాట 7—45 సర్వనామం (నాటిక) 8—00 కల్పలత 8—45 లలిత సంగీతం 9—25 విరామ సంగీతం 9—30 ఆ. భా. సంగీతకార్యక్రమం 11—05 ప్రసారసమాప్తి.

మద్రాస్-ఎ

(416.7 మీ)

ఉ. 6—45 మంగళగానం 6—55 అరుళ్ వాక్కు 7—00 తుదిప్పాడల్‌గళ్ 7—30 క్లారినెట్ 8—00 మధురగీతం మ.1-00 కదంబం1—40హి.వా. 1—50 గీతమంజరి 2—00 త. వా. 2—10 వాద్య గోష్ఠి సా. 5-30 వి. సుబ్రహ్మణ్యం అయ్యర్ 6—05 ప్రాంతీయ శెయిదిగళ్ 6—20 గ్రామస్థులకు 7—15 త. వా. 7—30 గురువాయూర్ పన్నమ్మాళ్ 8—45 వాద్య సంగీతం 9—00 చిత్రగానం 9—30 ఆ. భా. సంగీత కార్యక్రమం 11—00 ప్రసారసమాప్తి.

మద్రాస్-బి

ఉ. 6—45 ఎ వలె 7—15 సుప్రభాతం 7—30 ఎ వలె; మ. 1—00 ఎవలె1—40 గీతమంజరి; సా. 5—30 పాశ్చాత్య సంగీతం 6—05 ఎ వలె 6—20 వాణిజ్య వార్తలు 6—35 క్లారినెట్ 7—15 సంగీతమాల 7—30 నాటకోత్సవం 8—30 వి. సుబ్రహ్మణ్యం అయ్యర్ 9—40 విరామ సంగీతం 9—45 పాశ్చాత్యసంగీతం 11—05 ప్రసార సమాప్తి.

ఆటోమేటిక్ బొగ్గుగని

ఉత్తర ఇంగ్లాండు, ఫిబ్రవరి 24 : గనులలో పనిచేసే వారితో నిమిత్తం లేకుండానే ఒక ఆటోమేటిక్ బొగ్గుగని వచ్చే జూలైనుండి ఉత్పత్తి ప్రారంభిస్తుందని ప్రకటించబడింది.

ఇలా గనిలో, గని వెలుపలనుంచి కేవలం యంత్రం సహాయంతో పని చేసే గని ప్రపంచంలో ఇదే ప్రథమమైనది అవుతుంది. గనిలో నాలుగు ప్రదేశాలనుండి రోజుకు వెయ్యి టన్నుల బొగ్గు, ఉత్పత్తి అవుతుంది. ఇందులో టెలివిజన్ సర్క్యూట్‌లు అవి పనిచేస్తాయి.

మనుష్యుల సహాయం అవసరం లేనప్పటికీ, గనులలో కొంతమంది ఇన్స్‌పెక్టర్లు, మెషిన్ ఆపరేటర్లు, సిబ్బంది ఈ పని చేయాల్సి ఉంటోంది.

బడ్జెట్‌లో మంత్రుల భవనాలకు కేటాయింపులు

హైదరాబాదు, ఫిబ్రవరి 24 : రాజధాని నగరంలో మంత్రుల నివాస భవనాలకు క్రింద 1965—66 బడ్జెట్‌లో 3,64,000 రూపాయలు కేటాయించ బడింది.

ముఖ్య మంత్రి, ఇతర మంత్రుల భవనాలకు వేది లక్షలు అంచనా వేశారు. 1963 64లోఇందుకు 1,87,134రూపాయలు, 1964—65 రూ.8,00,000లు కేటాయించారు, 1964—65లో తిరుగు అంచనాలు రు 4,50,000 లు.

రైతులకు కొత్తపద్ధతి పరపతి సౌకర్యాలు

"ఓవర్ డ్రాఫుల" విధానం అమలుకు యోచన: ఆర్థికమంత్రి వివరణ

హైదరాబాద్, ఫిబ్రవరి 24 : పారిశ్రామిక రంగంలోనే కాక వ్యవసాయరంగంలో కూడా "ఓవర్ డ్రాఫుల" పద్ధతిని రైతులు అప్పులు పొందే సౌకర్యం కలిగించాలని, రైతు పరపతి అర్హతను ఒకేసారిగా నిర్ణయించే విధానాన్ని రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశిస్తున్నట్లు ఆర్థికమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి బడ్జెట్టు ప్రసంగంలో వివరించారు.

రాష్ట్ర వ్యవసాయరంగాన్ని సమీక్షిస్తూ ఆయన శాసన ప్రసంగంలో ఇలా తెలిపారు:

వ్యవసాయ పరిశోధన, విస్తరణ వగైరా వివిధ పథకాలను కొనసాగించటంతోపాటు వ్యవసాయశాఖ ఆహారధాన్యాల ఉత్పత్తిని, నూనెగింజలు, పంచదారచెఱకు, ప్రత్తి లాంటి డబ్బు పంటల ఉత్పత్తిని అభివృద్ధి పరచేందుకై అవసరమైన నీర్పాటనుమరింత తీవ్రంగా కొనసాగించగలిగింది. తీవ్ర వ్యవసాయ అభివృద్ధి కార్యక్రమం ఇప్పుడు 13 నిర్ణీత జిల్లాలకు విస్తరించబడింది. నాల్గవ ప్రణాళికలో మిగతా 7 జిల్లాలకు కూడా వ్యాపిస్తుంది. తీవ్ర మెట్ట సేద్యానికై ఒక మచ్చు పథకం ప్రారంభించబడింది. జొన్న, సజ్జ ధాన్యాలు, ప్రత్తి, వేరుశనగలాంటి మెట్టపంటల ఉత్పత్తిని వర్షాలు తక్కువగా వుండే మెరక జిల్లాలో అధికం చేసేందుకై ఈ పథకం ప్రయోగాత్మకంగా రూపొందించబడింది. ఇందుమూలంగా రాబి, జవార్ పంట రాబుబడి నూటికి 15.5 పాళ్లు పెరిగింది.

మేలురకం విత్తనాలు తగినంతగా సప్లయి అవటం, తీవ్రమైన పద్ధతిన ఎరువులతో పాలాన్ని బలం చేయటం, క్రమపద్ధతిన పంట రక్షణ చర్యలను అమలుజరపటం వీటిమీద ప్రధానంగా ఆధారపడి వుంది. వ్యవసాయ ఉత్పత్తి వ్యాప్తిలోనున్న విత్తనాల ఉత్పత్తికై అనే పథకాలు పరిశోధన కేంద్రాల్లో, ప్రభుత్వపు విత్తనాల అభివృద్ధి క్షేత్రాల్లో, రైతుల పొలాల్లోని రిజిస్టరు విత్తన క్షేత్రాలలో అమలు జరుగుతున్నయ్. నైట్రోజన్ ఎరువులకు చాలా గిరాకీ వుంది. కృత్రిమ ఎరువుల ఫెర్టిలైజర్ల పంపిణీకిగాను బడ్జెట్‌లో రూ. 19.17 కోట్ల మొత్తం కేటాయించబడింది. ఒక్క అమ్మోనియం సల్ఫేట్ విషయంలోనే పరిమాణాల లక్ష్యాలు ఈ ఏడాదికి, వచ్చే యేడాదికి వరుసగా 5.5 లక్షల టన్నులు. 6.0 లక్షల టన్నులు. దేశంలో తెగుళ్ళ మందుల వినియోగం ఇప్పుడు రూ. 6.0 కోట్లదాకా వుంది. ఇందులో రూ. 1.25 కోట్లు మన రాష్ట్రంలోనే ఖర్చు అవుతోంది.

తెగుళ్ళ నివారణ విధానాలు ప్రయోజనాలను విపరీతపరచడానికి ప్రదర్శనంచేసే పథకానికి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ధనాన్ని సమకూర్చుతున్నాయి.

వ

యుద్ధం సమాప్తికి వియత్నాం ఆకాంక్ష

"అంతిమ్యతరమైన కష్టాలకు దేశం గురి అవుతున్నది. గౌరవ ప్రదమైన రీతిలో ఈ యుద్ధాన్ని సమాప్తం చయ్యాలని మేము కాంక్షిస్తున్నాము" అని దక్షిణ వియత్నామ్ ప్రభాసమంత్రి డాక్టర్ ఫామ్ సాంగ్ కాత్ నేడిక్కడ ప్రకటించారు

సైగాన్, ఫిబ్రవరి 25

మాజీ ప్రధాన మంత్రి జనరల్ ఖిన్ ఆధ్వర్యంలో ఏర్పడిన మిలిటరీ అధికార యంత్రాంగాన్ని ఆయన ఖండించారు. అయితే ఖిన్ ప్రభుత్వం ఆదివారం జనరల్ ఖాన్ ఆధ్వర్యంలో ప్రకటించిన పదిహేను మంది సభ్యుల మండలి ఆయన పై విధంగా అన్నారు.

జనరల్ ఖాన్ ప్రకటించినట్లు, అయన ప్రసంగంలో ఏకరవిలో ఎటువంటి పెద్ద మార్పు కనిపించ్యం ఉద్భవించలేదు. పైపైన చూస్తే ఏమీ కనిపించ్యం లేదు. పైపైన ఏమీ కనిపించ్యం లేదు అంటే ఆకాంక్ష అని ఆయన అన్నారు.

ప్రధానమంత్రి తమ ప్రసంగంలో ఇంకా ఆయిన అన్నారు:- దక్షిణ వియత్నామ్‌లో పరిస్థితి చాలా గందరగోళంగా ఉంది.

వియత్నామ్‌లోని యదార్థ పరిస్థితిని ప్రపంచానికి వివరించ వలసినదిగా జనరల్ ఖాన్‌ను విదేశీ వ్యవహారాలకు పంపుతున్నాము.

దేశాన్ని కమ్యూనిజం పాలు చేయాలని వియత్‌కాంగ్ కాంక్షించింది.

దక్షిణ వియత్నామ్‌లో యుద్ధం జాతీయ విప్లవమనేవారి కుట్ర వాటుకు రివలపైనది. బహిరంగంగా దురాక్రమణకు వారు పూనుకొంటున్నారు. మీరాట పంచ్ పరిస్థితులు జరపాలని అభ్యర్థనలు చేస్తున్నారు అని ప్రధాని వివరించారు.

చర్చలు జరపాలని ఉ థాంట్ విజ్ఞప్తి

ఐక్యరాజ్యసమితి, 25 :- దక్షిణ వియత్నామ్ నుంచి "హుందాగా" అమెరికా దేశం విరమణ సాధ్యపడేలా చేసేయుక్తి శాంతియుతంగా దౌత్యసమాలోచనలు జరపవలసిందిగా ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఉ థాంట్ విన్నవి తిరిగి విజ్ఞప్తి చేశారు.

జెనీవా మహాసభలపై సమావేశం కన్నా పోర్చుగీసు ఎక్కువగా ఆసక్తి గోవా సంప్రదింపులు, రహస్య సమాలోచనలు జరపవచ్చునని ఆయన సూచించారు.

ఉ థాంట్ వ్రాసినట్లుగా పోర్చుగీసుకేసు వస్తుటికి తన మాటలవల్ల "పరిస్థితి హానికరమైనదని" ప్రకటించినట్లు ఆయన మాటలలో వ్యక్తమైనది.

వియత్నామ్ సమస్యపై తనకు కొని అభిప్రాయాలున్నాయనీ, వాటిని ఈ విధంగా ప్రకటనను సమావేశానికి తెలపనీ, వాటిని పెండింగులో శేషిస్తున్నారు కాదని ఉ థాంట్ అన్నారు.

ప్రపంచంలో కమ్యూనిజాన్ని ప్రతిఘటిస్తూ పోరాడ్డం అన్నా సంక్షిప్తపై పే అర్థమవుతుంది, చైనా, భారత, పాకిస్తాన్, లావోస్, కాంబోడియాలతో స్నేహసంబంధాలను నెలకొల్పుకొన్న ఉ థాంట్ వివరించారు. ప్రస్తుతం ఏదో సమాధానమే పొందగలిగితే చాలు పూర్తిగా కమ్యూనిజమే లేకపోతే విధాతీతం కావచ్చునో జరిగి ఉండేదని ఆయన అన్నారు.

వియత్నామ్ సమస్యపై తనకు తానుగా శుద్ధతాసంబంధ సమావేశం ఏర్పాటు చేసే సంకల్పం లేదని ఉ థాంట్ పునరుద్ఘాటించారు.

అమెరికా వైఖరి

న్యూయార్క్: వియత్నామ్ సమస్యపై అంతర్జాతీయ సమావేశం ఏర్పాటుకు అమెరికా వ్యతిరేకించబోదని ఉన్నతాధికారులు స్పష్టపరిచారు. వాషింగ్టన్ వర్గాలు పేర్కొన్నారు. అయితే పరిస్థితి సంప్రదింపులు జరగాలంటే దక్షిణవియత్నామ్‌లో పోరాట విరమణ జరగాలనీ, ఉత్తరవియత్నామ్ తమ సైన్యాలను ఉపసంహరించుకోవాలనీ అన్నారు. ప్రస్తుతానికి తమ వైఖరి స్పష్టంగా వెల్లడించారు" అన్నారు ప్రధాని.

"దేశ సరిహద్దులను రెచ్చగొట్టారు. కాని ఏ బాధితుడు సమస్యలు సంబంధిత సమావేశంలో కాదనలేకపోయాడు." అని శ్రీ రంగా అన్నారు. "చాలా మంది మహా వ్యక్తులు, శక్తులు కూడా ఈ విషయంలో అభిమత లేదాలు కలిగి ఉన్నారు. వారిని కూడా సమాలోచించాలి."

భాష స్థితికతతో ఆలస్యం అయితే వారిని ఏమనాలి చేస్తారా ? అన్న శ్రీ రంగా ప్రశ్నకు రాష్ట్ర ప్రభుత్వాలు అవసరమైన చర్యలు తీసుకుంటాయిలని జవాబు చెప్పారు ఎఫ్ఎ.

ఎఫ్ఎ మంత్రి ప్రకటన చూడగా రాష్ట్ర ముఖ్య మంత్రులు అవసరమైన సత్వర చర్యలు తీసుకోవాలి అనే విషయాన్ని విస్మరించినట్లు తోస్తున్నదని శ్రీ హీరేన్ ముఖర్జీ వ్యాఖ్యానించారు.

"పోలీసుల భాషలపై వ్యాయ వివరణ చెప్పారా ? అని ప్రశ్నించారాయన. "జాతి పట్టుతను ఒక ఉద్యమం ఇప్పుడు అక్షణ కర్తవ్యం" అన్నారాయన.

'అధికార భాష విషయంలో తీసుకొనవలసిన చర్యలను మరింత వివరించిన తరువాతనే భాష ఉద్యమం నడపరించడం జరుగుతుంది ఉద్యోగులకో" అయా రాష్ట్రాలకు చాలినంతగా కోటా ఇస్తారనుకో విషయం మూడా ఇంకా పరిశీలించవలసి ఉన్నది" అని శ్రీ శాస్త్రి ఎదుటకు సభ్యుని ప్రశ్నకు జవాబు చెప్పారు.

శ్రీ తిరువేంకటమూర్తి (కాంగ్. ఎస్. పి.) శ్రీ పి.కె. దేవ్, దేశీయారంగశాల కలిసి తయారు చేసిన తీర్మాన పత్రాలు కొన్ని ఉన్నాయి. పత్రికలు ప్రకటించాయి. వాటిని ముఖ్య మంత్రులు సమావేశం పరిశీలించిందా ?

ప్రధాన మంత్రి : పత్రికలు ప్రకటించినది పరిశ్యాలనే కాదు. అటువంటివేమీ పరిశీలించడం జరగలేదు.

శ్రీ మనోహరన్ (డి. యం. కె) ప్రశ్న మద్రాస్‌లో ఇంకా రక్షణ చట్టం క్రింద ఎఫ్. ఎల్. ఏ. లను, మ్యుసిసిఎల్ ప్రతినిధులను అరెస్టు చేస్తున్నారు. దేశంలో శాంతిస్థాపనకు ఎట్టి ప్రయత్నమూ చెయ్యరా మీరు ?

శ్రీ శాస్త్రి : నాకు అటువంటి దేమీ తెలియదు. ఈ విషయంలో నేను కల్పించుకోను కూడా ఇది రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన విషయం. అయినా నేను ఆ రాష్ట్ర ముఖ్య మంత్రిని ఈ విషయంలోని నివారణకు కనుక్కుంటాను

డా. ఎం. సిన్హా: (ఇండి) ముఖ్యమంత్రుల నిర్మయాలను సభ ముందు ఉంచడంలో మీ ఉద్దేశం ఏమిటి ? సభ్యుల సహాయంతో ఈ విషయంలో చర్చలు వాటి ప్రతిపదికగా కొనసాగించాలని అనుకుంటున్నారా ?

శాస్త్రి : ముఖ్యమంత్రుల ప్రతిపాదనను కూడా రాష్ట్ర పతి ప్రసంగంపై జరిగే చర్చలో ప్రస్తావించ వచ్చును.

"ఈ సమావేశం వారి అభిప్రాయాలను తెల్సుకుని సూచనలు ఇమ్మని కోరాలే ఉద్దేశంతో నిర్వాటు చెయ్యడం జరిగింది. వారే అంతిమ నిర్ణయం మాత్రం పార్లమెంటుదే" శ్రీ ఎస్. కే. శాస్త్రి ప్రశ్నకి ప్రధాని జవాబు చెప్పారు.

శ్రీ శివమూర్తిస్వామి (ఇండి) ఇప్పుడు భాష చట్టాన్ని సవరించిన గతించిన ప్రధాని నట్ట విశ్వాసం రాజీత్యం ప్రకటించినట్లు కాదా అని అడిగారు. శ్రీ మధు దండవతే (ఎస్. ఎస్ పి) శ్రీ భాషే త్రిసూత్రపథని ఎందుకు ముఖ్య మంత్రులు గ్రహించలేదు అన్నారు.

శ్రీ శాస్త్రి జవాబు : హిందీయేతరులు ఇంగ్లీషును వాడ వచ్చునని, హిందీవారు హిందీవాడు కొనవచ్చును. అని ఆంగీకరించ బడింది. ఇదుగ, బలవంతంగా రుద్దడమనేదే లేదు.

శ్రీ వాజపేయి : "ఉత్తర ప్రదేశ్‌లో మూడో భాషగా సంస్కృతి చేర్చుతున్నారు. వారికి గుజరాతీ మరాఠీలు కూడా దక్షిణ భాషలే, అంటే వీ. దక్షిణాది భాషలు ? హిందీ వారు వాటిలో ఏదో ఒకటి నేర్చుకొని తీరాలి అనేది బలవంతమా ?" అని అడిగారు.

అంతకుపూర్వం రాజ్యసభలో శ్రీ భూపేష్ గుప్తా ప్రధానిని ముఖ్య మంత్రుల సమావేశం భాష చట్టంలో రాతగ సవరణలపై ఏమైనా నిర్ణయాలు తీసుకున్నారా ? అని అడిగారు. అంతే గాక ఆ విషయంలో ఎట్టి జాప్యము జరగటానికి వీలు కావాలని అని జరిగే ముందు ఆయా రాజకీయ పక్షాల ప్రతిపాదనను కూడా సంప్రదించవలసి ఉంటుందని శ్రీ భూపేష్‌గుప్తా అన్నారు.

శ్రీ వాజపేయి హిందీయేతరులు హిందీని ఒప్పుకునేటందుకు, ముఖ్య మంత్రులు హిందీ వారిపై వారు తప్పక దక్షిణాది భాషను నేర్చుకోవలసి ఉంటుంది. అనే షరతును విధించారా ? అని ప్రశ్నించారు.

ఉద్యోగాల కోటాయింపు న్యాయ శాఖలో వైద్య శాఖలో కూడా వర్తిస్తుందా ? అని శ్రీ ఏ. డి. మణి అడిగారు.

జాతీయ భాషలలో సర్వీస్ కమీషన్ పరీక్ష వ్రాసిన వ్యక్తి కేంద్ర సర్వీస్‌లో భాగ మని తేలు గలదా ? అని శ్రీ హరి స్వామి అడిగారు.

శ్రీ అబు లోషి, మూడు భాషల విధానం దేశాన్ని పాడు చేస్తుంది అన్నారు. పంజాబ్‌లో హిందీ, ఉర్దూ రెండూ ఉన్నాయి. అక్కడ ఈ పద్ధతి తెల్పుతు."

శ్రీ శాస్త్రి సమాధానమిస్తూ, తాను అందరి సందేహాలను విపులంగా తీర్చాలను కుంటున్నానని, 'సర్వీసు'ల లోనికి తీసుకునే టప్పుడు కూడా ఎటువంటి ఇబ్బంది రాకుండా చూడాలని, ప్రస్తుతం ఉద్యోగంలో ఉన్న వారికి కూడా ఏ ఇబ్బందీ రాకూడదని ఆశిస్తున్నానని చెప్పారు.

"ముఖ్యమంత్రుల సమావేశంలో వాస్తవమైన సమస్యలు చాలా చర్చించారు. నేను వాటిని కొన్నింటిని సభ ముందు ఉంచాను. ఆ విషయాలన్నీ పరిశీలించిన తర్వాతనే ఎటువంటి నివారణలు చెయ్యాలనే నిర్ణయానికుంటుంది." అని శ్రీ శాస్త్రి వివరించారు.

ఉద్యోగాల కోటా

ఉద్యోగాలలో 'రిజర్వేషనులు' అంటే ఆ విధాన సర్వీసులలోను, సివిల్ సర్వీసుల లోను మాత్రమే. సర్వీసు కమీషన్ ఉద్యోగాల విషయంలో తీసుకున్న ఈ నిర్ణయం పూర్తి నిర్ణయం, రక్షణ సర్వీసులకు వర్తించ పదు అని ప్రధాని చెప్పారు.

ఇప్పటి దేశ సమైక్యతకు దెబ్బపడే విషయాలు. అంటూ బహు జాగ్రత్తగా ఆలోచించారు. ఎప్పుడూ కూడా ప్రభుత్వాన్ని బత్తిడి తెచ్చే ప్రయత్నం చేయకూడదు. అన్నారు.

అన్ని భాషలలో సర్వీసు కమీషన్ పరీక్షలు జరపడం "ప్రమాదకరం"

పార్లమెంటులో శ్రీ కృపలాని హెచ్చరిక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25:

దేశంలోని ముఖ్య ప్రాంతీయ భాషలలో ఆలిండియా సర్వీసుల పరీక్షలు జరపాలన్న ప్రతిపాదనను ఆచార్య జె. బి. కృపలాని (స్వ. యు. పి.) తీవ్రంగా విమర్శించారు.

ఈ ప్రతిపాదన చాలా "ప్రమాదకరమైనది" అని, ఇలా చేస్తే ఎంత సంస్థకైనా ఈ పరీక్షలలో పలితాలను సరిగా సమన్వయపరచటం అసాధ్యం అవుతుందని ఆయన తన అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు.

ఈ ప్రతిపాదన ఎనుతావిడి "తాత్కాలిక శాంతి"ని చేకూర్చినా భవిష్యత్తులో చాలా వివాదానికి ఇది దారితీస్తుందని శ్రీ అల్వా చెప్పారు. ఆయన త్రిభాషా సూత్రం సరైనదని చెప్పారు.

ఇంగ్లీషు అధికారభాషగా ఉండాలని ఒక ఆందోళన సాగనందుకు శ్రీ శివమూర్తి స్వామి స్వామి (స్వ—మైసూరు) తమ వివాదాన్ని వ్యక్తపరిచారు. శ్రీ మహమ్మద్ తాహిర్ (కాం—బీహారు) భాషా సూత్రానికి తాను వ్యతిరేకిస్తానన్నారు.

అన్యాయాలను ఉత్పత్తి చేయకుండా ఉండ, ఆపద సమయంలో అన్యాన్ని రాజ్యమనుండి సహాయాన్ని అపేక్షించడం కొంతమంది శాశ్వతాధికారులైన హిందువులు, భాషలు తమకై తాము హింస చేయుమన్న పేరుతో తమను వంచకుండా ఇతరులు వంచిన మేక మాంసాన్ని ఆరగించడంలాగా ఉంటుందని ఆచార్య కృపలానీ ప్రభుత్వాన్ని విమర్శించారు.

పార్లమెంట్ బడ్జెట్ సమావేశానికి రాష్ట్రపతి సమస్త లాంఛనాలతో రావడాన్ని ఆచార్య కృపలానీ విరమించారు. ఈ ఆచారం పోవాలని కోరుకుంటున్నారు. ఈఆచార్యం ప్రజాస్వామ్యానికి సామ్యవాదానికి విరుద్ధంగా ఉందనికూడా ఆయన విమర్శించారు.

ప్రజల సంప్రతించకుండా భాషా వివాదంపై ఎలాంటి నిర్ణయాన్ని తీసుకోవద్దని ఆచార్య కృపలానీ ప్రభుత్వానికి సలహా ఇచ్చారు. 15 భాషలలో ఆలిండియా సర్వీసు పరీక్షలను జరపాలన్న కొన్ని ప్రతిపాదనలు చాలా సమాదరణకు నచినవి, ఈ పరీక్ష ఫలితాలు సన్నిచేసి సమన్వయ పరచడం సాధ్యంకాదని ఆయ అన్నారు.

తత్ఫలితం ఆయన ప్రభుత్వం పునరుద్ఘాటించిన అధికార భాషాసూత్రాన్ని సమర్థించారు. వారి సాన్, జె. పాలాంబర్ దేశాల మధ్య అధికార విధానం, కొంతయినా సహజీవనం ఎలా సాధ్యమగుతుందో అయన ప్రశ్నించారు.

ప్రధాన మంత్రి శ్రీ శాస్త్రి కమ్యూనిస్టులు ఎన్నికలలో పాల్గొనడం ప్రజాస్వామ్యానికి ఒక పెద్ద సవాలేనా ? అని ప్రశ్నించారు. ఆయన త్రిభాషా సూత్రం సరైనదని చెప్పారు.

ఇంగ్లీషు అధికారభాషగా ఉండాలని ఒక ఆందోళన సాగనందుకు శ్రీ శివమూర్తి స్వామి స్వామి (స్వ—మైసూరు) తమ వివాదాన్ని వ్యక్తపరిచారు. శ్రీ మహమ్మద్ తాహిర్ (కాం—బీహారు) భాషా సూత్రానికి తాను వ్యతిరేకిస్తానన్నారు.

అన్యాయాలను ఉత్పత్తి చేయకుండా ఉండ, ఆపద సమయంలో అన్యాన్ని రాజ్యమనుండి సహాయాన్ని అపేక్షించడం కొంతమంది శాశ్వతాధికారులైన హిందువులు, భాషలు తమకై తాము హింస చేయుమన్న పేరుతో తమను వంచకుండా ఇతరులు వంచిన మేక మాంసాన్ని ఆరగించడంలాగా ఉంటుందని ఆచార్య కృపలానీ ప్రభుత్వాన్ని విమర్శించారు.

పార్లమెంట్ బడ్జెట్ సమావేశానికి రాష్ట్రపతి సమస్త లాంఛనాలతో రావడాన్ని ఆచార్య కృపలానీ విరమించారు. ఈ ఆచారం పోవాలని కోరుకుంటున్నారు. ఈఆచార్యం ప్రజాస్వామ్యానికి,సామ్యవాదానికి విరుద్ధంగా ఉందనికూడా ఆయన విమర్శించారు.

ప్రజల సంప్రతించకుండా భాషా వివాదంపై ఎలాంటి నిర్ణయాన్ని తీసుకోవద్దని ఆచార్య కృపలానీ ప్రభుత్వానికి సలహా ఇచ్చారు. 15 భాషలలో ఆలిండియా సర్వీసు పరీక్షలను జరపాలన్న కొన్ని ప్రతిపాదనలు చాలా సమాదరణకు నచినవి, ఈ పరీక్ష ఫలితాలు సన్నిచేసి సమన్వయ పరచడం సాధ్యంకాదని ఆయ అన్నారు.

తత్ఫలితం ఆయన ప్రభుత్వం పునరుద్ఘాటించిన అధికార విధాన

గుంటూరు పంచాంగం

శ్రీ క్రోధి సంవత్సర మాఘ బహుళ ఏకాదశి 1965 సం॥ ఫిబ్రవరి 26 శుక్రవారం తిథి ఏకాదశి పూర్తి; పూర్వాషాఢ పూర్తి. వర్జ్యం: ప. 3-34 నుండి 5-20 వరకు; 1965 సం॥ ఫిబ్రవరి 27 శనివారం తిథి ఏకాదశి ఉ 8-0; పూర్వాషాఢ ఉ 7-24 వర్జ్యం: సా. 4-12 నుండి 5-58 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయని యొరరించిన
నరవరి యప్రియము తన మనంబునకగు దా
వొరులకు వలి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథములెల్లన్.
(మహాభారతము)

శ్రీ క్రోధి సంవత్సర మాఘ బహుళ ఏకాదశి
శుక్రవారం

రాష్ట్ర బడ్జెట్

—:o:—

రాష్ట్రప్రభుత్వం 1965-66 బడ్జెటులో కొత్త పన్నులేవీ వేయలేదంటే అందుకు కారణం లేకపోలేదు. ప్రస్తుతం నాల్గవ ప్రణాళిక తయారవుతున్నది అది ఇంకా ఖరారు కాలేదు. ఈ ప్రణాళిక దాదాపు 700 కోట్ల రూపాయల పెట్టుబడికి వీలుగా వుండివచ్చునని ఆర్థికమంత్రి శ్రీ చెన్నారెడ్డి అంటున్నారు. ఇంత ధనాన్ని సమకూర్చుకోవాలంటే అప్పుడు పన్నులు వేయకతప్పదు. నాల్గవ ప్రణాళిక అమలుజరిగే అయిదేళ్ళలోను మరికొన్ని కొత్త పన్నులు పెట్టవలసి వుంటుంది. కాబట్టి 3, 4 ప్రణాళికల సంధి సంవత్సరమైన 1965 - 66 కు ఆర్థికమంత్రి కొత్త పన్నులు విధించివుండరు. ముందు ముందు కొత్తపన్నులు విధించడం జరగనప్పటికీ ఇటీవలే ఒక సందర్భంలో ఆర్థికాభివృద్ధి ఫలితాలు అనుభవిస్తున్నవారు పన్నులు భరించడానికి కూడా సిద్ధపడి వుండాలని ముఖ్యమంత్రి మాటలు ఈ సందర్భంలో గమనార్హాలు.

అయితే శ్రీ చెన్నారెడ్డి పన్ను లేవీ లేకుండా ఈ బడ్జెట్ అంచనాలను ప్రవేశపెట్టి వుండి వుండేదు. పాత పన్నులను హెచ్చించడానికి సంకల్పించారు విక్రయం పన్ను, వినోదపు సుంకం మొదలైనవాటిలో కొన్ని మార్పులు చేయడంవలన కొన్నాళ్ళు ఆంధ్ర ప్రాంతంలో పిస్తుకు తేలంగాణా స్థాయికి పెంచవలసి వచ్చిందని అన్నారు అయితే ఈ పన్నుల రేట్లలో జరిగే మార్పుల వల్ల ఎంత ఆదాయం పొందగలరు అనేది చెప్పలేదు. వారు ఏ విషయం వుదహరించారు కాని ఏ విషయం అన్నదానికి సమాధానం లేదు. దాని కేటాయింపుల విషయం చెయ్యవలసి కూడా ఆర్థికమంత్రి లేరు ప్రసంగంలో ఉదహరించి వుంటే బాగుండేది

—:o:—

శ్రీ రామమోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 24: బస్ నిలా ఖకర్మందంతి శాసన సభ కు కొత్తగా ఎన్నికైన శ్రీ వల్లూరామభూపాలిరెడ్డి నేడు శాసనసభ్యుడుగా ప్రమాణస్వీకారం చేశారు.

సభాపతి శ్రీ టి. వి. సుబ్బారెడ్డి అధ్యక్షత సంలో ఉన్నారు.

శ్రీ కల్లూరి చంద్రమౌళి శాసనసభలో తమ సభ్యత్వాన్ని 1965 జనవరి 15వ తేదీన రాజీనామా చేశారని సభాపతి ప్రకటించారు.

శ్రీమతి జుబేదాబేగం

హైదరాబాద్, ఫిబ్రవరి 24 : శ్రీమతి జుబేదా బేగం శాసన పరిషత్తు సభ్యురాలుగా ప్రమాణస్వీకారం చేశారు.

వ్యవహారంలో పేతిని సంఘటనకు నిలుచుండడం (3) కొందరు కోట్ల పెట్టుబడితో వ్యవసాయ పరిశ్రమల కార్పొరేషన్ ఒకటి ఏర్పాటు చెయ్య వీటి అన్నింటిలో చివరిలో చెప్పిన ప్రధానమైనది. వ్యవసాయ సంబంధమైన పరిశ్రమలు మన రాష్ట్రంలో అట్టే లేవు వీటి అభివృద్ధివల్ల గ్రామీణ ప్రాంతాలలో నిరుద్యోగి సమస్య కొంతవరకు తీరడానికి, ప్రజలలో పారిశ్రామికత మన స్థత్వం ఏర్పడడానికి వీలు కలుగుతున్నది. లఘు పరిశ్రమల ఏర్పాటు ద్వారా పంజాబు సాధించిన అభివృద్ధి మాస్తే అంతకంటే ప్రధానంగా వ్యవసాయ రాష్ట్రమైన ఆంధ్ర ప్రదేశ్ లో ఆ పద్ధతి ఎంత అవసరమో అర్థమవుతుంది. దాన్ని ఇదివరకే రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు అవలంబించి వుండి లేదా అని అనిపిస్తుంది ఇప్పుడు ఈ ఆలోచనకూడ ప్రణాళికా సంఘం ఒత్తిడివల్లనే రావడం గమనించవలసిన విషయం ఏమైనా ఈ రకం పరిశ్రమలతో రాష్ట్రం ఇతోధికంగా అభివృద్ధి పొందగలదనడంలో అనుమానం అక్కర లేదు.

ఇంతిమాత్రంచేత భారీ పరిశ్రమతో నిమిత్తం లేదని కాదు ఇప్పుడిప్పుడే అనేక కారణాల వల్ల ఈ భారీ పరిశ్రమలు కూడా మన రాష్ట్రంలో ఏర్పడుతున్నాయి. 5 వ ఉక్కు కర్మాగారం కూడ రాష్ట్రంలో ఏర్పడితే అంతకంటే సంతోషించవలసిన విషయం లేదు ఇప్పుడు దీని సంగతి సందర్భాలను పరిశీలన చేస్తున్న అంగ్లో-అమెరికన్ కన్సోర్షియంవారికి రాష్ట్ర ప్రభుత్వం జాబు వ్రాయడం జరిగింది దీని ఫలితం ఆధారపడివుంటుంది

ఇందు కొరకు రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రత్యేక అధికారిని కూడ నియమించి ఉన్నది అయిన, రాష్ట్ర ప్రభుత్వం, కేంద్రంలో వున్న ఆంధ్ర మంత్రులు కూడ ఈ వ్యవహారం పట్ల శ్రద్ధ వహించి పనిచెయ్యవలసి వుంటుంది దేశంలో అభివృద్ధి వ్యత్యాసాలు తొలగించడం అనేది ప్రధానమైతే 5 వ ఉక్కు కర్మాగారం విశాఖపట్నం ప్రాంతంలో నెలకొల్పడమే న్యాయం, దర్శం.

ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రసంగం అన్ని విధాలా బాగానే వుండగాని అందులో కొన్ని లోపాలు లేకపోలేదు కొన్ని ముఖ్యమైన విషయాలను వారు ప్రస్తావించలేదు ముఖ్యంగా విజయవాడలో పెద్ద పరిశ్రమ నిర్మాణం విషయమైన కొత్త పెట్టుబడి ఏర్పాటైన పాంస్కృతికి వ్యవహారాల శాఖ ఏమి చేస్తున్నదీరు. దాని కేటాయింపుల విషయం చెయ్యవలసి కూడ ఆర్థికమంత్రి లేరు ప్రసంగంలో ఉదహరించి వుంటే బాగుండేది

భాషాసమస్య-కోటా పద్ధతి ఎంతవరకు రాజ్యాంగ బద్ధం?

శ్రీ ఎ. వి. కోటేశ్వరరావు

హిందీభాషేతర రాష్ట్రాలకు అఖిలభారత ఉద్యోగ శాఖలలో 'నిర్వహింపబడిన కోటాలు' ఉండాలన్న ప్రతిపాదన ఆచరణయోగ్యము కాని విషయాన్ని, అలాంటి ప్రతిపాదనకు ఆంగీకరిస్తే ఉండగల ప్రమాదాలను రాజాజీ ఈ నెల "హిందూ" లో ప్రచురించబడిన తమ లేఖలో వివరించారు. అలాంటి ప్రతిపాదనను అంగీకరిస్తే రాజ్యాంగములో పొందుపరిచిన ప్రాథమిక హక్కులకు భంగము కలుగుతుందనని నిశ్చయపరచదలచాను.

రాజ్యాంగములోని 14, 15 (1), 16 (1), (2) అధికరణములలో ప్రాథమిక హక్కులకు హామీ యివ్వబడినది. 14 అధికరణములో ఇలా ఉంది "ఏ ఒక వ్యక్తికీ, చట్టము ముందు సమానతను ప్రభుత్వము నిరాకరించరాదు. భారత భూభాగములో ఏ ఒక వ్యక్తికీ కూడా శాసనాల ద్వారా సమాన పరి రక్షణను నిరాకరించరాదు."

15 (1) అధికరణము :—"కుల, మత, జాతి, లింగ, జన్మస్థలములు కారణాలన్నవి గాని, లేక వీటిలో ఏదేని ఒకదాని కారణంగా గాని ఏ ఒక్క పౌరుని పట్ల ప్రభుత్వము వివక్షత చూపరాదు." ఇందులో జన్మస్థలం కారణంగా ప్రభుత్వము వివక్షత చూపరాదన్నది గమనార్హమైన విషయము. 16 (1) అధికరణము : "ప్రభుత్వము క్రింది ఏదేని కార్యాలయానికి నియామకము లేదా ఉద్యోగానికి సంబంధించిన విషయాలలో పౌరు లందరికి సమానావకాశము ఉండాలి."

16 (2) : "ప్రభుత్వం క్రింద ఆఫీసు లేదా ఏదేని ఉద్యోగానికి నియామకం విషయంలో ఏ పౌరుడు కూడా కుల, మత, జాతి, లింగ, జన్మస్థలాల కారణాలవల్ల గాని, వంశము, నివాస స్థానములవల్ల గాని, వీటిలో ఏదొక్కదానివల్లగాని అనర్హుడు కాకూడదు. అదే విధంగా వీటివల్లగాని, వీటిలో ఏదేని ఒకదాని కారణంగా గాని ఏ ఒక పౌరునిపట్ల కూడా వివక్షత చూపకూడదు.

హిందీ భాషేతర రాష్ట్రాలు నేడు భాషా ప్రాతిపదికపై వ్యవస్థీకరించబడి ఉన్నాయి. అఖిలభారత ఉద్యోగ శాఖల విషయంలో కోటా పద్ధతిని ప్రవేశపెట్టితే, అప్పుడు అభ్యర్థి ప్రతిభ (మెరిట్) పరిగణనలో ఉండదు. కాని, అభ్యర్థి ఉంటున్న రాష్ట్రములోని భాషే ప్రధానంగా పరిగణనలోకి తీసుకోబడుతుంది. గనుక కేంద్ర ప్రభుత్వపు ఉద్యోగాల విషయంలో విభిన్న భాషలు మాట్లాడే పౌరుల మధ్య విచక్షణ చూపడం ఉంటుంది. ఉదాహరణకు, 'ఎక్స్' అనే అభ్యర్థి ఒక రాష్ట్ర నివాసి అనుకుందాం. కేంద్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ వారు అఖిలభారత ఉద్యోగ శాఖలకు అభ్యర్థులను తీసుకునే నిమిత్తము నిర్వహించిన పోటీ పరీక్షలలో 'ఎక్స్' అనే అభ్యర్థి ఉన్నత స్థాయిలోనే ప్రతిభావంతుడుగా నెగ్గాడు అనుకుందాము. న్యాయంగా నైతే ఇలాంటప్పుడు 'ఎక్స్' అనే అభ్యర్థిని ఉద్యోగానికి తీసుకోవాలి. కాని, కోటా పద్ధతి ప్రవేశపెట్టితే 'ఎక్స్' అనే అభ్యర్థి ఉద్యోగానికి ఎన్నుకోబడడు. ఈ విధంగా, విభిన్న భాషలు మాట్లాడే పౌరులపట్ల వివక్షత చూపబడుతుంది. ఎందుకంటే నేడు హిందీ భాషేతర రాష్ట్రాలన్నీ భాషా రాష్ట్రాలు. కేంద్ర ప్రభుత్వ శాఖలలోని ఉద్యోగాలకు అభ్యర్థులను తీసుకునే విషయంలో ఎటువంటి వివక్షతనైనా చూపడాన్ని రాజ్యాంగము స్పష్టంగా నిషేధించి వున్నది.

వంటకం పొట్టిరాజన్—మద్రాసు ప్రభుత్వము మధ్య మద్రాసు హైకోర్టులో నడుపబడ దావాలోను, బి. వెంకటనుణ—మద్రాసు ప్రభుత్వము మధ్య సుప్రీంకోర్టులో నడపబడ దావాలోను ఈ విషయం స్పష్టంచేశారు ఈ విధంగా తీర్పునిస్తూ అటు అఖిలభారత శాఖల ఉద్యోగాలకు జరిగే పరీక్షలకు పోటీ పడే అభ్యర్థి ఉద్యోగము పొందే హక్కు పౌరులకు ఉండాలని, ఇది ప్రతి పౌరుని యొక్క విడదీయరాని స్వంత హక్కు అని, ఈ దావాల సందర్భంలో మద్రాసు హైకోర్టు, సుప్రీంకోర్టు యిచ్చిన తీర్పులన్నవి స్పష్టం అవుతుంది. ఈ హక్కును కోటా పద్ధతిలో కుదించేందుకు వీలులేదని కూడా యీ తీర్పుల మూలంగా అర్థమవుతున్నది."

అమెరికాలో ఎనుబది రెండు రూల్ పౌర సత్వాలు వున్నాయి. ఒకటి రాష్ట్ర పౌర సత్వము రెండవది కేంద్ర పౌర సత్వము. మన దేశంలో అటువంటి ద్విపౌరసత్వము లేదు. రాజ్యాంగములోని 16 (3) అధికరణము ప్రకారము పార్లమెంటుకు—రాష్ట్రాలకు మధ్యనే ఉద్యోగ వర్గాల గురించి, కేంద్ర వర్గాన్ని గురించిన పోటీపరీక్షా నివాస స్థలాని అర్హత నిర్ణయించే అధికారము వున్నప్పటికి, భారత యూనియన్‌లో ఉద్యోగ వ్యవహారాన్ని గురించి ఇలాంటి శాసనం చేయగల అధికారం పార్లమెంటుకు లేదు. 13 (2) అధికరణము వల్ల ప్రాథమిక హక్కులకు భంగకరంగా శాసనాలను చేసే అధికారము రాష్ట్రాలకు లేకుండా చేయబడినది. ఈ కారణాలను బట్టి అఖిలభారత ఉద్యోగ సిబ్బంది వ్యవహారాలలో కోటా పద్ధతులను అమలు పరచాలంటే రాజ్యాంగములోని 14, 15, 16 అధికరణాలు మార్చవలసి వుంటుంది.

రాజ్యాంగాన్ని సవరించి కోటా పద్ధతులను పెట్టినప్పటికి హిందీ వ్యతిరేకోద్యమం ఆగే పద్ధతి కనిపించటంలేదు. ఎందుకు కూడ్చిన పద్ధతులను పెట్టినప్పటికి హిందీ వ్యతిరేకోద్యమం ఆగే పద్ధతి కనిపించటంలేదు. ఎందుకు అంటే హిందీ భాషేతర రాష్ట్రాలకు అఖిలభారత ఉద్యోగ శాఖలలో 'నిర్వహింపబడిన కోటాలు' ఉండాలన్న ప్రతిపాదన ఆచరణయోగ్యము కాని విషయాన్ని, అలాంటి ప్రతిపాదనకు అంగీకరిస్తే ఉండగల ప్రమాదాలను రాజాజీ ఈ నెల "హిందూ" లో ప్రచురించబడిన తమ లేఖలో వివరించారు. అలాంటి ప్రతిపాదనను అంగీకరిస్తే రాజ్యాంగములో పొందుపరిచిన ప్రాథమిక హక్కులకు భంగము కలుగుతుందనని నిశ్చయపరచదలచాను.

రాజ్యాంగములోని 14, 15 (1), 16 (1), (2) అధికరణములలో ప్రాథమిక హక్కులకు హామీ యివ్వబడినది. 14 అధికరణములో ఇలా ఉంది "ఏ ఒక వ్యక్తికీ, చట్టము ముందు సమానతను ప్రభుత్వము నిరాకరించరాదు. భారత భూభాగములో ఏ ఒక వ్యక్తికీ కూడా శాసనాల ద్వారా సమాన పరి రక్షణను నిరాకరించరాదు."

15 (1) అధికరణము :—"కుల, మత, జాతి, లింగ, జన్మస్థలములు కారణాలన్నవి గాని, లేక వీటిలో ఏదేని ఒకదాని కారణంగా గాని ఏ ఒక్క పౌరుని పట్ల ప్రభుత్వము వివక్షత చూపరాదు." ఇందులో జన్మస్థలం కారణంగా ప్రభుత్వము వివక్షత చూపరాదన్నది గమనార్హమైన విషయము. 16 (1) అధికరణము : "ప్రభుత్వము క్రింది ఏదేని కార్యాలయానికి నియామకము లేదా ఉద్యోగానికి సంబంధించిన విషయాలలో పౌరు లందరికి సమానావకాశము ఉండాలి."

16 (2) : "ప్రభుత్వం క్రింద ఆఫీసు లేదా ఏదేని ఉద్యోగానికి నియామకం విషయంలో ఏ పౌరుడు కూడా కుల, మత, జాతి, లింగ, జన్మస్థలాల కారణాలవల్ల గాని, వంశము, నివాస స్థానములవల్ల గాని, వీటిలో ఏదొక్కదానివల్లగాని అనర్హుడు కాకూడదు. అదే విధంగా వీటివల్లగాని, వీటిలో ఏదేని ఒకదాని కారణంగా గాని ఏ ఒక పౌరునిపట్ల కూడా వివక్షత చూపకూడదు.

హిందీ భాషేతర రాష్ట్రాలు నేడు భాషా ప్రాతిపదికపై వ్యవస్థీకరించబడి ఉన్నాయి. అఖిలభారత ఉద్యోగ శాఖల విషయంలో కోటా పద్ధతిని ప్రవేశపెట్టితే, అప్పుడు అభ్యర్థి ప్రతిభ (మెరిట్) పరిగణనలో ఉండదు. కాని, అభ్యర్థి ఉంటున్న రాష్ట్రములోని భాషే ప్రధానంగా పరిగణనలోకి తీసుకోబడుతుంది. గనుక కేంద్ర ప్రభుత్వపు ఉద్యోగాల విషయంలో విభిన్న భాషలు మాట్లాడే పౌరుల మధ్య విచక్షణ చూపడం ఉంటుంది. ఉదాహరణకు, 'ఎక్స్' అనే అభ్యర్థి ఒక రాష్ట్ర నివాసి అనుకుందాం. కేంద్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ వారు అఖిలభారత ఉద్యోగ శాఖలకు అభ్యర్థులను తీసుకునే నిమిత్తము నిర్వహించిన పోటీ పరీక్షలలో 'ఎక్స్' అనే అభ్యర్థి ఉన్నత స్థాయిలోనే ప్రతిభావంతుడుగా నెగ్గాడు అనుకుందాము. అదేవిధంగా మహారాష్ట్ర లేదా గుజరాత్ రాష్ట్ర నివాసియైన "వై" అనే అభ్యర్థి "ఎక్స్" కంటే కొంచెం తక్కువ స్థాయిలోనే ప్రతిభావంతుడుగా నెగ్గాడు అనుకుందాము. న్యాయంగా నైతే ఇలాంటప్పుడు 'ఎక్స్' అనే అభ్యర్థిని ఉద్యోగానికి తీసుకోవాలి. కాని, కోటా పద్ధతి ప్రవేశపెట్టితే 'ఎక్స్' అనే అభ్యర్థి ఉద్యోగానికి ఎన్నుకోబడడు. ఈ విధంగా, విభిన్న భాషలు మాట్లాడే పౌరులపట్ల వివక్షత చూపబడుతుంది. ఎందుకంటే నేడు హిందీ భాషేతర రాష్ట్రాలన్నీ భాషా రాష్ట్రాలు. కేంద్ర ప్రభుత్వ శాఖలలోని ఉద్యోగాలకు అభ్యర్థులను తీసుకునే విషయంలో ఎటువంటి వివక్షతనైనా చూపడాన్ని రాజ్యాంగము స్పష్టంగా నిషేధించి వున్నది.

ఎందుకంటే కోటా

మార్కెట్ ధరలు

హైదరాబాదు

హైదరాబాద్, ఫిబ్రవరి 25: "కె. జయప్రకాశ్‌రావు అండ్ కంపెనీ" వారి గింజి, హైదరాబాదు.

1. తెల్లజొన్నలు	66-70
2. ఎర్ర జొన్నలు	59-60
3. పచ్చ జొన్నలు	54-58
4. ఎనుపు	113-114
5. కందులు	85-88
6. ఎర్రకందులు (విస్పర)	76-77
7. పెసలు	80-83
8. మినుములు	66-68
9. అలసెలు	
10. శనగలు	98-102
11. ఉలవలు	50-52
12. వేల్లము	44-50
13. మిర్చి	160-210
14. చింతపండు	120-160
15. ఉల్లిగడ్డ	15-19
16. గోధుమలు	
17. ఎర్రగోధుమలు	85-93
18. మక్కగోధుమలు	82-89
19. కుసుమలు	68-71.50
20. నువ్వులు	140-180
21. ఇలాతి పలుకు చిన్నది	95-105
22. ఇలాతి పప్పు పెద్దది	130-133
23. ఆముదాలు	75-76
24. ప్రత్తి గింజలు	51-53
25. మంచినూనె	
26. పెద్ద కందిపప్పు	119
27. చిన్న కందిపప్పు	110
28. మినపపప్పు	88-90
29. పెసరపప్పు	115-120
30. శనగపప్పు	
31. పిరిశనగపప్పు	114-115
32. బంక పప్పు	
33. ధనియాలు	160-167
34. ఇలాతికాయ	90-95

వెండి మార్కెట్

హైదరాబాద్, ఫిబ్రవరి 25: నిజాం దాల్ రాధువులుగారి చంద్రయ్య, వెండి బంగారం వర్తకులు, సిద్ధియాంబర్ బజార్, హైదరాబాదు, ఫోన్ నెంబరు 43080.

1. వెండి 1 కిలోగ్రాము రు.	277
2. వెండి 10 గ్రాములు రు.	2-82

ANY-TIME -PLACE -WHERE
IT IS DOCTOR PEN & BALL PEN
Known for SMOOTH WRITING
MOTIRAM HARKRISHINLAL
223-CUTLERY BAZAR, BOMBAY-3
GRAMS: TWINPEN PHONE: 323551

స్పెషలిస్టు: వ్యూపుల్స్ ఎంపోరియం, టంకశాల వీధి, మద్రాసు • వాచన్ బదర్సు, సికార్‌పేట మద్రాసు • ఎం. పి. వాచ్ కో, సేలం • వ్యాస్ & కో., ఊటీ • ఎ. బి. బి. & సన్స్, పాల్గాచి

రంజిష్టుకు పశ్చిమ జర్మనీ సహాయంలో కోత

ఉల్‌బ్రిట్ కైరో సందర్శనకు ప్రతీకారచర్య

బాన్ ఫిబ్రవరి 25: తూర్పు జర్మనీ కమ్యూనిస్టు నాయకుడు వాల్టర్ ఉల్‌బ్రిట్ ఈజిప్టు పంపర్శించినందుకారణంగా, ఈజిప్టుకు ఆర్థికసహాయంలో కోత విధించే చర్యలను పశ్చిమ జర్మనీ మంత్రివర్గం ధృవపరిచిందని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నిన్న చెప్పారు.

ఈజిప్టులో ఉల్‌బ్రిట్ పర్యటన పూర్తి అయేవరకు రాజకీయంగా తీసుకొనే చర్యపై నిర్ణయం తీసుకొనరాదన్న తన అభిప్రాయాన్ని ప్రభుత్వం పునరుద్ఘాటించిందని ఆ ప్రతినిధి చెప్పారు.

టాంజానియాతో సంబంధాలలో ఏర్పడిన వివాదంపట్ల ఆ దేశానికి కూడా తన సైనిక, అభివృద్ధి సహాయంలో కోత విధించాలని పశ్చిమ జర్మనీ మంత్రివర్గం నిశ్చయించినట్లు ఆ ప్రతినిధి తెలిపారు.

అయితే ప్రజలందరికీ ఈ విషయం రహస్యంగా వుంచుతారని ప్రభుత్వ ప్రతినిధి చెప్పారు.

పరస్పర సంబంధాల విషయంలో సంక్లిష్టమైన టాంజానియా అధ్యక్షుడు నైరేరే, పశ్చిమ జర్మనీ రాయబారులు పరిష్కరించదలిచిన సందర్భంలో ఆ తర్వాత ఈ సహాయంలో కోతను గురించి ప్రకటించాలని మంత్రివర్గం నిర్ణయించిందని అభిజ్ఞవర్గాలవారు చెప్పారు.

కైరోలో ఉల్‌బ్రిట్‌కు ఘనస్వాగతం

కైరో, ఫిబ్రవరి 25: తూర్పు జర్మనీ కమ్యూనిస్టు నాయకుడు హెర్ వాల్టర్ ఉల్‌బ్రెట్ నిన్న కైరో చేరినప్పుడు, 21 ఫిరంగులు మోగుతుండగా, ప్రెసిడెంట్ నాజర్ మరియు స్వాగతం చెప్పారు.

ఈ తరహా ఘనస్వాగతం మామూలుగా ఒక దేశపు అధ్యక్షునికిగాని లభించదు.

శ్రీ ఉల్‌బ్రెట్ యునైటెడ్ అరబ్ రిపబ్లిక్‌లో అధికారపూర్వకంగా పర్యటిస్తారు.

ఈ పర్యటన మూలంగా పశ్చిమ జర్మనీ యు. ఎ. ఆర్. సంబంధాలు క్లిష్టస్థితిలో పడ్డాయి. శ్రీ ఉల్‌బ్రెట్ పర్యటన కొనసాగితే యునైటెడ్ అరబ్ రిపబ్లిక్‌కు చేసే ఆర్థిక సహాయం పూర్తిగా నిలిపివేస్తామని పశ్చిమజర్మనీ హెచ్చరించింది. ఇంతవరకు పశ్చిమజర్మనీ యునైటెడ్ అరబ్ రిపబ్లిక్‌కు 169.3 కోట్ల రూపాయలు అప్పులుయిచ్చింది. మరో 6 కోట్ల రూపాయలు ఉచితంగా సహాయం చేసింది.

అలెగ్జాండ్రియానుండి శ్రీ ఉల్‌బ్రెట్ రైలులో కైరో చేరగానే ఆయనకు ప్రెసిడెంట్ నాజర్ స్వాగతం పలికారు. తొలిగా రెండు దేశాల జెండాలు ఎగురవేశారు. ప్రజల జయజయ ధ్వానాలను స్వీకరిస్తూ యీ యిద్దరు నాయకులు చేతులు ఊపారు.

మెహర్ బాబా

(4 వ పేజీ తరువాయి)

విరమించు కాల మావన్నమగుచున్నది. నా ప్రేమికులు నా నిజ స్వరూప మవ్వుడు తెలిసికొనగలరు." అని సెలవిచ్చిరి.

మరి యొక చోట "నాకు సంగీతమన్న మహా ప్రీతి. యుగములు ప్రారంభింపక పూర్వము, సృష్టి ఆదిలో నున్న ఆది నాదమును, సంగీతమునాకుజ్ఞప్తి చేయుచుండును. ఆ దివ్య గానమే సృష్టికంతయు కారణభూతము. నేను త్వరలోనే మౌనమును విరమింతును. అప్పుడు ఆదిగానము మరల వినబడును." సృష్టికిపూర్వమున్న ప్రణవనాదమ్ము తానుభవమునే పట్టుగు సూక్తులు సూచించుచుండును.

బాబా "నా మౌన విరమణ నాడే నా అవతారము ప్రకటింపబడగలదని నేను చెప్పినప్పుడు మీరు ఒక వాక్పు వామము వెలువడునని ఊహించరాదు. పలుకులకు మూలమైన పలుకును నేను చర్చించినప్పుడు సంసిద్ధులై యున్న వారందరికి "అహం బ్రహ్మాస్మి" అను అద్వైతాను భూతి కలుగనట్లును గ్రహింతును.

"నేను మౌనమును విరమించి ఆ ఆదినాదమును, ఆ ఆది వాక్కును ఉచ్ఛరించినసమయమున "బాబా" తన జీవిత కాలమున చేయబోవు మొట్టమొదటి తుట్ట తుది అద్భుత కార్యము జరుగగలదు. నేనిది లోగడ ఎన్నడును చేయని అద్భుత కార్యము." అని చెప్పియున్నారు.

తాను లోగడ అవతారములలో అనేక సంహారణములు, అనేక ఉద్ధరణములు చేసి విసిగి పోసారితినని యు, అవన్నియు నిష్ప్రయోజనమైనవని గ్రహించిన పిదపనే తానీమౌన వ్యాఖ్య యనుదివ్య సాధనమును చేపట్టితినని యు, ఈ సాధనము వలననే ఆత్మ ప్రబోధము జరుగగలదనియు బాబా తమ నిశ్చయమును ప్రకటించిరి.

హాస్యనటుడు లారెల్ కాలధర్మం

శాంటామోనికా (కాలిఫోర్నియా) ఫిబ్రవరి 25: ప్రపంచ చలనచిత్ర రంగంలో అద్భుతమైన హాస్యజంటగా వినుతికెక్కిన లారెల్, హార్డీ జట్టులోని లారెల్ తన 74వ ఏట నిన్న ఇక్కడ హృద్రోగంతో మరణించారు.

లారెల్ సహచరుడు హార్డీ ఎనిమిది సంవత్సరాల క్రితమే మృతిచెందారు.

భాషాసమస్యను చర్చించడానికిగాను 22-వ తేదీన న్యూఢిల్లీలో జరిగిన సదస్సుకొరకు ఢిల్లీలోవున్న ముఖ్యమంత్రులు కూడా హాజరయ్యారు. శ్రీ నిజలింగప్ప, శ్రీ కాను బ్రహ్మానందరెడ్డి, శ్రీ యం. భక్తవత్సలంను చిత్రంలో చూడవచ్చు

రాష్ట్రంలో హిందీ వ్యతిరేక ఆందోళన

పూర్తిగా సమసి పోలేదని వార్త

హైదరాబాద్, ఫిబ్రవరి 25: రాష్ట్రంలో హిందీ వ్యతిరేక ఆందోళన పూర్తిగా తగ్గలేదని ఇక్కడకు అందుతున్న వార్తలవల్ల తెలియవచ్చింది.

కదనజిల్లాలోని మందుకూరులో 1150 మంది పాఠశాల విద్యార్థులు హిందీ వ్యతిరేక నినాదాలు చేస్తూ మొన్న శాంతియుతంగా సమ్మెను జరిపారు. వూరిలోని దుకాణాలను, హోటళ్ళను మూసివేశారు. "శాస్త్రి గద్దె దిగాలి" అంటూ ప్రధాని గడ్డిబొమ్మను తగలబెట్టారు.

అనంతపురంజిల్లాలో వజ్రకరూర్ పాఠశాల విద్యార్థులు మొన్న హిందీని వ్యతిరేకిస్తూ వూరేగింపు జరిపారు. ఉరవకొండ విద్యార్థులు ఫిబ్రవరి 26 వ తేదీవరకు సమ్మెను నిలిపివేశారు. గూటిలో నాటికి 50 మంది విద్యార్థులు తరగతులకు హాజరైనారు.

కర్నూలులో ఒక్క ఉస్మానియా కళాశాల మినహా మిగిలినవన్నీ మామూలుగానే పనిచేస్తున్నవి. చిత్తూరుజిల్లా కుప్పంలో 400 మంది విద్యార్థులు హిందీ వ్యతిరేక నినాదాలు చేస్తూ వూరేగింపు జరిపారు. పెద్దల సలహాపై మొన్నటినుంచి తరగతులకు హాజరవుతున్నారు.

అనంతపురంజిల్లాలోని రామసముద్రంలో 200 మంది విద్యార్థులు ఫిబ్రవరి 22 వ తేదీన హిందీ వ్యతిరేక ప్రదర్శన జరిపినట్లు వార్త అందింది.

మాజీ విద్యార్థి రుద్రప్ప నాయకత్వాన విద్యార్థులు మూడుగంటలసేపు వూరేగింపు జరిపి, బస్‌స్టాండ్ సమీపంలో హిందీ వాదుల గడ్డిబొమ్మను తగలబెట్టారు.

పదికోట్ల లోటుతో ఒరిస్సా రాష్ట్ర బడ్జెట్

కొత్తపన్నులు విధించరుండా శాసనసభకు ముఖ్యమంత్రి త్రిపాఠీచే సమర్పణ

భువనేశ్వర్, ఫిబ్ర 25: పదికోట్ల రూపాయలకుపైగా లోటుతో 1965-66 సంవత్సర బరిస్సా రాష్ట్ర బడ్జెట్‌ను, ముఖ్యమంత్రి శ్రీ సదాశివత్రిపాఠీ నేడు శాసన సభకు సమర్పించారు కొత్త పన్నులు విధించడంగాని, ప్రస్తుతం వున్న పన్నులు పెంచడంగాని జరగలేదు.

•

ముఖ్యమంత్రి శ్రీ త్రిపాఠి బడ్జెట్ సమర్పిస్తూ ఆదాయం ఖాతాలో లోటును పెట్టబడి, బహిరంగ ఖాతాల మిగులునుంచి, ఇతర చర్యలవల్ల పూడ్చగలమని తెలియజేశారు.

అధిక పన్నులు ప్రజలకు భారం కాగలవనే దృష్టితో వారి పరిస్థితిని గమనించి ఇతర పన్నులు విధించలేదని ముఖ్యమంత్రి శ్రీ త్రిపాఠి వివరించారు.

ఇంగ్లీషు సమాధాన పత్రం చించివేత

పాట్నా, ఫిబ్రవరి 25—ఒక ప్రశ్నకు ఇంగ్లీషులో యిచ్చిన వ్రాత పూర్వక సమాధాన పత్రాన్ని బీహార్ శాసన సభలో నేడు జన సంఘ సభ్యుడు శ్రీ జనార్దన తివారి ముక్కలు ముక్కలుగా చించివేశాడు. ప్రశ్నోత్తరాలు ప్రారంభమయినప్పుడు ఈ సంఘటన జరిగింది.

సభ ముందు వుంచిన సమాధాన పత్రం ఇంగ్లీషులో వున్నందున, తాను దానిని చించి వేస్తున్నట్లు శ్రీ తివారి సభాపతి దృష్టికి గొనివచ్చారు.

కర్నూల్ జిల్లాలో ఘోరకృత్యం

హైదరాబాద్, ఫిబ్రవరి 23-కర్నూలు జిల్లాలోని గడివేముల గ్రామ సమీపాన గల ఒక పొలంలో కె. సుబ్బన్న అనే అతనిని, చిరకాల శత్రుత్వాన్ని పురస్కరించుకొని ఆరుగురు వ్యక్తులు గత ఆదివారంనాడు ఈటెలతో పొడిచి చంపారని నేడు ఇక్కడకు అందిన సమాచారం తెల్పుతోంది.

రాజీనామా

జైపూర్, ఫిబ్రవరి 25— ఆనారోగ్య కారణంపై రాజస్థాన్ విద్యామంత్రి శ్రీ హరిభాయి ఉపాధ్యాయ మంత్రి పదవికి రాజీనామా చేశారు.

సాహిత్య అకాడమీకి రు. 150 వేలు మంజూరు

బడ్జెట్ లో సంగీతనాటకఅకాడమీకి కూడా 150 వేలు, లలితకళా అకాడమీకి 50 వేలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 25: ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీకి, సంగీత, నాటక అకాడమీకి 1965-66 బడ్జెట్‌లో చెరి 150 వేల రూపాయలను కేటాయించారు.

లలితకళా అకాడమీకిమాత్రం 50 వేల రూపాయలను మంజూరు చేశారు. కొత్తగా ఏర్పాటైన సైన్సు అకాడమీకి 95 వేల రూపాయలను కేటాయించారు.

సాహిత్య అకాడమీకి సైన్స అకాడమీ మొత్తాన్నే కాకుండా, ఆధునిక భారతీయ భాషల అభివృద్ధికోసం సహాయనిధులక్రింద 1,06,000 రూపాయలను బడ్జెట్టులో సమకూర్చారు. సాంస్కృతిక సంస్థల నిధుల విషయంలో రాష్ట్రం భాగంగా 50 వేల రూపాయలను కూడా బడ్జెట్‌లో కేటాయింపు జరిపారు. సాహిత్య అకాడమీ బహుమతులను యివ్వడానికి ఆయిదు వేల రూపాయలను మంజూరు చేశారు.

కవులు, కళాకారులకు ఆర్థిక సహాయం చేయడంకోసం 75 వేల రూపాయలమంజూరును అవకాశం కల్పించడం సాంస్కృతికరంగంలో చెప్పుకొనదగిన అంశంగా పేర్కొనవచ్చును.

రవీంద్రభారతి థియేటరుకు 90 వేల రూపాయలను గ్రాంటును యిచ్చారు.

రవీంద్రభారతిలో ప్రొజెక్టర్ కొనుగోలుకు 36 వేల రూపాయలు, ఉద్యానవనం పెంచడానికి పదివేల రూపాయలను యివ్వడానికి కూడా నిశ్చయించారు.

కామరాజ్ అదుపు

(1 వ పేజీ తరువాయి)

వర్గాల ప్రజలు వాంఛించినంతకాలం సూటిదారులలోనే ఇంగ్లీషు కొనసాగుతుందనే శ్రీ నెహ్రూ హామీకి కాంగ్రెస్ ప్రతినిధులు కట్టుబడాలనే సూచనను ఈ పరిష్కార పథకంలో పొందుపరచారు. హిందీ అధికారభాషగనక పరిపాలనకు వీలైనంత త్వరితగతిని దేశవ్యాప్తంగా ప్రవేశపెట్టడం జరగాలనే ఆదేశం కూడా దీనితో నిబంధనలమై ఉన్నది. హిందీతో పాటు ప్రాంతీయ భాషల వికాసానికి త్రిభాషా సూత్రాన్ని అమలుజరపాలని కూడా తీర్మానం కోరుతున్నది. కేంద్ర ఉద్యోగాలలో కోటా పద్ధతిని అవలంబించవలసి ఉన్నది.

శ్రీ నెహ్రూ హామీలకు శాసనరూపం కల్పించడాన్ని హిందీభాషాప్రాంత వర్గములు వ్యతిరేకిస్తున్నారు. ఉద్యోగాలలో కోటాపద్ధతిని కేంద్ర మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం వ్యతిరేకిస్తున్నారు. హిందీయేతర భాషలను నేర్చుకోవడానికి హిందీభాషా ప్రాంతీయులు విరాళిరిస్తున్నారన్నవిషయం త్రిభాషాసూత్రం అమలు జరిగినవీరులోనే స్పష్టపడింది. కేంద్ర ప్రభుత్వ స్థాయిలో హిందీ విశేషంగా వ్యాప్తిలోకి రావడంతో అఖిల భారత సర్వీసులలో తమకు స్థానం లేకుండా చేస్తారేమో అని హిందీయేతరభాషా వర్గాలవారు భయపడుతున్నారు.

కేంద్రమంత్రిమండలిలో హిందీయేతర భాషావర్గాలకు చెందినవారికి స్థానం ఉండరాదని లోక్‌సభలో ఒక సభ్యుడు మాటిలారు.

విజయవాడ ఆసుపత్రిలో పడకలు 200 కు పెంపు

క్షయరోగులకు విడిగా వార్డు ఏర్పాటు

విజయవాడ, ఫిబ్రవరి 25: విజయవాడలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పడకల సంఖ్యను 100 నుంచి 200 లకు పెంచారు. ఇందుకు అవసరమైన అదనపు వైద్యులను, నర్సులను 60 మందిని నియమించారు. ఇందుకు సంబంధించిన పథకాన్ని వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నుంచి కృష్ణా జిల్లా వైద్యాధికారికి ఉత్తరువులు వెళ్లినట్లు తెలుస్తున్నది.

ప్రస్తుతం నిర్మాణంలోవున్న భవనం మార్చి ఆఖరువారంలో స్వాధీనం చేసుకొని ఏప్రిల్ నుంచి దానిని ప్రారంభిస్తారు. ఇందులో క్షయరోగులకు 20 పడకలతో ప్రత్యేకవార్డు ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతించింది. ఇంతవరకు ఈ ఆసుపత్రిలో క్షయరోగులకు పడకలు లేవు.

ఈ విషయాలన్నీ పరిశీలించడానికిగాను డి. ఎం. ఒ. డాక్టరు, ఎం. పి. శర్మ ఈనెల 27, 28 తేదీలలో ఇక్కడకు రాగలరని తెలుస్తున్నది.

నేరస్థులముఠా విజయవాడకు దిగుమతి

విజయవాడ, ఫిబ్రవరి 24: నాగపూర్, నాందేడు ప్రాంతాల నుండి రెండు దళాల వ్యక్తులు ఇటీవల ఇక్కడికి కొత్తగా వచ్చారు. వీరు నేరస్తులని అనుమానం తోచి నెం. 4 పోలీసు డిటెక్టివ్ సబ్ ఇన్స్పెక్టరు కొందరిని అరెస్టు చేశారు. వీరు పాత నేరస్తులేమో విషయం సేకరిస్తున్నారు.

ఖాదీ బోర్డు పనివారి సమ్మె

విజయవాడ, ఫిబ్రవరి 25: నిన్న ఇక్కడ జరిగిన జాతీయ ఖాదీబోర్డు వర్కర్ల యూనియన్ సాధారణ సమావేశంలో 1-3-65 నుండి సమ్మె చేయాలని తీర్మానించారు. స్థానిక అధికారుల చర్యలకు నిరసనగా యీ నిర్ణయం తీసుకోవలసి వచ్చిందని ప్రకటించారు.

యూనియన్ అధ్యక్షులు శ్రీ పి. రామకృష్ణారెడ్డి సమావేశానికి అధ్యక్షత వహించారు.

వివాహము

విజయవాడ, ఫిబ్రవరి 25: విజయా పిక్చర్స్ మేనేజింగ్ పార్టనర్ శ్రీ చెరుకూరు పూర్ణచంద్రరావుగారి కుమారుడు చి. భాస్కరరావుకు, పునాదిపాడు వాస్తవ్యులు శ్రీ మద్దాలి వెంకటరత్నం చౌదరిగారి కుమార్తె చి. సౌ. లక్ష్మీభారతికి నేటి ఉదయం వివాహం జరిగింది. రైస్‌మిల్లర్స్ హాలులో జరిగిన ఈ వివాహానికి ఫిలిం పరిశ్రమిక ప్రముఖులు, స్థానిక పెద్దలు, బంధుమిత్రులు అనేకులు వచ్చి నూతన వధూవరులను ఆశీర్వదించారు.

ఆల్-వేవ్ పోర్టబుల్ ట్రాన్సిస్టర్
మోడల్ నం. T.R 65 P
మాడి అందం చక్కని ధ్వని శ్రేమ ఇవ్వదు సరసపు విలువ
వెల రు. 225/- (ఎక్సైజ్ డ్యూటీతో సహా)
డిస్ట్రిబ్యూటర్లు:
శ్రీ వెంకటేశ్వర చిట్‌ఫండ్ కం. రేడియో సెంటర్, రాజోలు తా. (తూ.గో.జిల్లా)
వెంకటేశ్వర సేల్స్ ఎంపోరియం, మెయిన్‌రోడ్, పాలకొల్లు (ప.గో.జిల్లా)
ది రేడియో హౌస్, ట్రంక్ రోడ్, గుంటూరు-1.
ఇండో-ఫ్రెంచి ట్రేడింగ్ కంపెనీ, అమలాపురం (తూ. గో. జిల్లా)
చిత్రా & కంపెనీ, బస్‌స్టాండ్ రోడ్, విజయనగరం
ఆంధ్రా రేడియో & ఎలెక్ట్రిక్ కంపెనీ, హైరోడ్, విశాఖపట్నం.
రేడియో లేబరేటరీస్, పార్కురోడ్, విజయవాడ-1
రేడియో హౌస్, మెయిన్ రోడ్, విశాఖపట్నం.
శ్రీ సర్దా నివాస్ & కంపెనీ, అనంతపూరు.
ది రాయల్ ఎలెక్ట్రిక్ & రేడియో స్టోర్సు, ట్రంక్ రోడ్, అనకాపల్లి.
—: తయారు చేయువారు :—
ది హింద్ రేడియో ప్రైవేట్ లిమిటెడ్
కలకత్తా-12

"పనిగనుక హైరోల్సును వాడివుంటే నాకిగతి పట్టేది కాదుకదా!"
హైరోల్సువల్ల స్కిడ్డింగ్ తప్పుతుంది.
సేఫ్‌టైర్
అంతర్జాతీయ ప్రొడక్ట్స్ లిమిటెడ్
EP-ST-27

రెట్టింపు జాగ్రత్త పడండి
36 మి.మీ. రు. 2.75*
45 మి.మీ. రు. 3.25*
లారక దేశములో ఎక్కువ పేరుగాంచిన తాళాలు కప్పలను కొనునప్పుడు "లంగరు" గుర్తును మరియు "గోద్రెజ్" పేరును చూచి కొనండి. ప్రతి తాళము కప్ప మీద యీ ముద్రలు వేయబడ్డాయి.
Godrej గోద్రెజ్ లంగర్ గుర్తు టంబర్ తాళముకప్పలు
* పన్నులు అదనము
CEGT:5 TEL



ASP/OGL-1/65 T8
ఎన్నో ఎండాకాలాలు సేవచేసేలా తయారు చేయబడ్డాయి
ఓరియంట్ ఫ్యాక్టరీలోని సాంకేతిక సిబ్బంది పీలైనంత వరకూ ఏ లోపాలు లేకుండా ప్రతి విడిభాగాన్ని అనేక విధాల పరీక్ష చేస్తున్నారు. స్వల్ప విషయాన్నయినా అతి జాగ్రత్తగా పరిశీలిస్తారు కనుకనే ఓరియంట్ పంకా సాంకేతిక నైపుణ్యంలో ఓ మణిపూస. ఏ ఇబ్బంది లేకుండా ఓరియంట్ పంకాలు నిర్విఘ్నంగా పనిచేస్తాయంటే ఆశ్చర్య మేమంటుంది.
గ్యారంటీ 2 సంవత్సరాలు
ఓరియంట్ పంకా
అందమైన డిజైను
సాటిలేని ఇంజనీరింగ్ నైపుణ్యం
ఓరియంట్ జనరల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్
కలకత్తా-54



డిస్ట్రిబ్యూటర్లు: మైసూరు: హిందుస్థాన్ ఓర్స్ లిమిటెడ్, కెంపగౌడ రోడ్, బెంగుళూరు-9, ఫోన్: 70272; ఆంధ్రప్రదేశ్ లో బ్రాంచీలు: 4-3-339 సుల్తాన్‌బజార్, హైదరాబాదు-1 ఫోన్: 43408 రామగోపాల్ పేట, విజయవాడ-1, ఫోన్: 2691; మద్రాసు స్టేటుకు ఓరియంట్ డిస్ట్రిబ్యూటర్స్, 26, ఎర్రబాలు చెట్టి వీధి, మద్రాసు-1, ఫోన్: 23615; బ్రాంచి—143, నార్త్ ఆంగ్లూరాంవీధి, మధురై—1.
కేరళకు బ్రాంచి: మహాత్మాగాంధి రోడ్, ఎర్నాకులం—6.

సాంఘిక న్యాయానికి ఇతోధిక ప్రాధాన్యం

భారత్, అమెరికన్ సదస్సుల్లో శ్రీ నందా వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25 :

గత దశాబ్దకాలంలో రాజకీయ, ఆర్థిక శాస్త్రపరమైన రంగాలలో త్వరితగతిన సంభవించిన మార్పుల ఫలితంగా సాంఘికన్యాయం అనే సమస్య ప్రాధాన్యం ఇనుమడించిందని దేశీయాంగశాఖామంత్రి శ్రీ నందా విస్పష్టపరచారు.

ఏ సమాజానికైనా అర్థికాభివృద్ధి, సాంఘిక న్యాయం అవశ్యమైన శ్వాసయాలు అని, "అర్థికాభివృద్ధి, సాంఘికన్యాయం" అనే విషయంపై భారత, అమెరికన్ ఆర్థిక శాస్త్రవేత్తలు, వాణిజ్యవేత్తల సదస్సును ప్రారంభిస్తూ శ్రీ నందా వివరించారు. ఈ రెండు లక్ష్యాలను సమకాలంలో సాధించవలసి ఉంటే ఉద్యోగాలలో పరస్పర వైరుధ్యాలు ఉత్పన్నం కావచ్చునని వర్షమాన దేశాలలో అభిప్రాయం కలిగినదని ఆయన అన్నారు.

శ్రీ నందా ఇంకా యిలా అన్నారు :

"ఈ వర్షమాన దేశాలలో జ్వాలలమైన ప్రజా పూర్వస్థితులను శీఘ్రంగానైనా, మెరుగుపరచేందుకై సమాసంగా ఉండాలంటే. ఆర్థిక శక్తుల క్రమపరిణామంద్వారా మన జీవిత పరిస్థితులు మెరుగుపడి, పురోగతి ఫలితాలలో న్యాయమైన వాటా మనకు లభించేవరకూ ఓపికతో వేచి ఉండడానికి వారు సంసిద్ధంగా లేరు.

"భారతదేశంలో ప్రతిమెంటకీ ప్రజాస్వామ్యం ఉన్నది. ప్రజలకు ఆర్థిక, అభివృద్ధి, సాంఘిక న్యాయంపై తమ హక్కులు, అధికారాలను గురించి తెలుసు. అర్థికాభివృద్ధితో పాటు సాంఘికన్యాయసాధనకై త్వరితగతిన పురోగమించడానికై తమ బాధ్యతలను వహించడానికి కూడా వారు సమ్మతించారు."

ఈ లక్ష్యాల సాధనకై రాజ్యాంగసూత్రాలకు అనుగుణంగా భారత ప్రభుత్వంగైకొన్న చర్యలను ఆయన వివరించారు.

సదస్సులో భారత, అమెరికన్ ఆర్థిక శాస్త్రవేత్తలు, వాణిజ్యవేత్తల సదస్సును ప్రారంభిస్తూ శ్రీ నందా వివరించారు. ఈ రెండు లక్ష్యాలను సమకాలంలో సాధించవలసి ఉంటే ఉద్యోగాలలో పరస్పర వైరుధ్యాలు ఉత్పన్నం కావచ్చునని వర్షమాన దేశాలలో అభిప్రాయం కలిగినదని ఆయన అన్నారు.

శ్రీ నందా ఇంకా యిలా అన్నారు :

"ఈ వర్షమాన దేశాలలో జ్వాలలమైన ప్రజా పూర్వస్థితులను శీఘ్రంగానైనా, మెరుగుపరచేందుకై సమాసంగా ఉండాలంటే. ఆర్థిక శక్తుల క్రమపరిణామంద్వారా మన జీవిత పరిస్థితులు మెరుగుపడి, పురోగతి ఫలితాలలో న్యాయమైన వాటా మనకు లభించేవరకూ ఓపికతో వేచి ఉండడానికి వారు సంసిద్ధంగా లేరు.

"భారతదేశంలో ప్రతిమెంటకీ ప్రజాస్వామ్యం ఉన్నది. ప్రజలకు ఆర్థిక, అభివృద్ధి, సాంఘిక న్యాయంపై తమ హక్కులు, అధికారాలను గురించి తెలుసు. అర్థికాభివృద్ధితో పాటు సాంఘికన్యాయసాధనకై త్వరితగతిన పురోగమించడానికై తమ బాధ్యతలను వహించడానికి కూడా వారు సమ్మతించారు."

ఈ లక్ష్యాల సాధనకై రాజ్యాంగసూత్రాలకు అనుగుణంగా భారత ప్రభుత్వంగైకొన్న చర్యలను ఆయన వివరించారు.

ఇప్పటి ఆధ్రపత్ర సంవత్సరం కాలాన్ని స్వీకరించండి
పిల్లల చదువుల సమయంలో
అత్యంత ఎత్తుగా వారికోసం
అందరికీ
'శ్రీ గిరిజా గైడ్సు'
తో మీ పిల్లల చదువులను పక్కాదిద్దండి
గంటలు మిగిలినట్లు, ఈ తరగతి నుండి
పై తరగతికి వెళ్ళేలా చూడండి!
'శ్రీ గిరిజా గైడ్సు'
3, 4, 5 తరగతులకు — ప్రతి
తరగతికీ అన్ని సబ్జెక్టులలో —
ఉత్తమ మైనవి!

నేడే చూడండి!
న్యూట్నీతో ప్రారంభం

నటరాజ ప్రొడక్షన్స్
గజల్
జయసుధ-శోభన్‌బాబు
వేద-మదన్
సంగీతం మదన్‌మోహన్
పాటలు షకీల్
డిస్ట్రిబ్యూటర్లు: ఆంధ్ర-శ్రీవెంకటరమణ-సీడెడ్-జయలక్ష్మి
విజయవాడ-శేషమహల్-గుంటూరు-శ్రీకృష్ణాపిక్చర్స్ పాలెస్
తదుపరి: రాజమండ్రి, విశాఖపట్నం, నెల్లూరు.
మార్చి విడుదలకు
మైహూ అల్లాద్దీన్
పూర్తి కలర్ చిత్రం
NVKK

బియ్యపు ధర గరిష్ఠ పరిమితి ఉత్తరువుకు సవరణ

హైదరాబాద్, ఫిబ్రవరి 24 : 1964 నం. పు ఆంధ్రప్రదేశ్ బియ్యపుధర గరిష్ఠ పరిమితి ఉత్తరువులు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ క్రింది విధంగా సవరించింది. ఈ ఉత్తరవు వెంటనే అమలులోకి వస్తుంది. ఆ ఉత్తరువులోని మూడవ షెడ్యూలుకు బదులుగా ఈ క్రింది షెడ్యూలు చేర్చబడింది.

ధాన్యం రకాలు	ఒక క్వింటాల్ (2.68 మణులు)కు ధాన్యం మీద, బియ్యం మీద ఉన్నవి, సంబంధిత సుంకం టోకు గరిష్ఠ ధర	ఒక క్వింటాల్‌కు చిల్లర గరిష్ఠ ధర
1	2	3
మేలిరకం బియ్యం	రూ. పై	
కిచిడీ నెం 1		
జి ఇ బి 24		
మొలగొలుకులు	77. 80	79. 00 లేక కిలోగ్రాం 79 పై
కిచిడీ నెం 2		
కిచిడీసంబలు		
నెల్లూరు పిషానం		
ఎత్తగోలు		
వెంకిపూలు	75. 46	77. 00 లేక కిలోగ్రాం 77 పై
ధిల్లీ భోగాలు		
సన్నాలు		
సన్నకుప్పు కాటుకలు		
కిచిడీ నెం 3		
వానక్ రాం		
ఇతర మేలిరకాలు	71. 50	73. 00 లేక కిలోగ్రాం 73 పై
ముతక బియ్యం		
అక్కుళ్ళు		
పాల అక్కుళ్ళు		
కాగ: మూరు సన్నాలు	66. 74	68. 00 లేక కిలోగ్రాం 68 పై
హెచ్ ఆర్ 19		
కట్నూరా	65. 16	67. 00 లేక కిలోగ్రాం 67 పై
దొళవాయిల గోలుకులు		
పాల సన్నాలు		
గనికలు		
రాయులు		
బండెర్		
బలూనీ	63. 57	65. 00 లేక కిలోగ్రాం 65 పై
ఖుర్మ	68. 81	62. 00 లేక కిలోగ్రాం 62 పై
ఇతర ముతక రకాలు	60. 81	62. 00 లేక కిలోగ్రాం 62 పై

క్రీడారంగం:

న్యూజిలెండ్ క్రికెట్ జట్టు మద్రాసు రాక

27 [illegible] చి మొదటిటెస్టు ప్రారంభం

15 మంది సభ్యులు పాకిస్తాన్, ఇంగ్లండ్‌లతో సిరీస్ త్రం నిన్న రాత్రి ఇక్కడికి చేరుకొన్నది

మద్రాసు, ఫిబ్రవరి 25. క్రికెట్ జట్టు, భారత్, సెలవపాలు పర్యటించే

ఈ జట్టుకు వెల్లింగ్టన్‌కు చెందిన జాన్ రెయిడ్ నాయకత్వం వహిస్తున్నారు. జట్టు మేనేజర్ వాల్టర్ హాడ్లీ కూడా వచ్చారు.

ఈ జట్టు భారత్‌లో నాలుగు టెస్టులను, పాకిస్తాన్‌లో మూడు టెస్టులను ఆరు వారాల కాలంలో ఆడుతుంది. ఒక్కొక టెస్టు నాలుగురోజులపాటు వుంటుంది.

మొదటి క్రికెట్ టెస్టు ఫిబ్రవరి 27న మద్రాసులోనే ఆరంభమవుతుంది.

గత శీతాకాలంలో బొంబాయి క్రికెట్ పాటీలో ఆస్ట్రేలియాజట్టును ఓడించిన భారతీయ ఆటగాండ్రలో ఒక్క టి. ఎస్. వంగ్రశేఖర్ మినహా మిగిలినవారందరూ న్యూజిలెండ్‌పై జరిగే ఆటలో పాల్గొంటారు.

పటౌడీ, సక్లెట్టి మొదలైన ఆర్గురు ఆటగాండ్రు అప్పుడే మద్రాసు చేరుకొన్నారు.

భారతదేశంలో న్యూజిలెండ్‌జట్టు క్రికెట్‌ను ఆడటం ఇది రెండవసారి. 1955—56 లో మొదటి సారిగా న్యూజిలెండ్—భారత్‌ల మధ్య పోటీ జరిగింది. అప్పుడు 2—0 స్కోరుతో భారత్ రబ్బర్‌ను గెలుచుకున్నది. మూడు టెస్టులు డ్రా అయ్యాయి.

ప్రస్తుతం న్యూజిలెండ్‌జట్టులోనివారందరూ యువకులే. కొలిన్, పోవార్డ్, విలియమ్‌ల వయస్సు 28 సంవత్సరాలు. కెప్టెన్ రెయిడ్, అతడికి చేదోడు వాదోడుగా వుంటే 41 సంవత్సరాల సట్‌క్లిఫ్‌లకు బ్యాటింగ్ చేయడంలో అద్భుతమైన ప్రజ్ఞ వుంది. 1955—56 జట్టులో వీరిరువురూ వున్నారు. అప్పుడు వెరి రెండు సెంచరీలను సాధించారు. ఒకటి, మూడు టెస్టులలో సట్‌క్లిఫ్ వరుసగా 137, 230 పరుగులను సాధించాడు. కాగా రెయిడ్ మూడు, నాలుగు టెస్టులలో 119, 120 పరుగులు చేశాడు.

ఇటీవల న్యూజిలెండ్‌లో పాకిస్తాన్, న్యూజిలెండ్‌ల మధ్య క్రికెట్ పోటీలో సట్‌క్లిఫ్, జాన్సన్, పా లార్డ్ విలియమ్, కెంప్‌లు పాల్గొనలేదు. వీరు యువజట్టులో వున్నారు.

రెయిడ్, సట్‌క్లిఫ్‌లతోపాటు బ్యాట్స్‌మన్ బారీసింక్లెయర్, వికెట్—కీపర్ బాన్‌వార్డ్‌లు ఇదివరలో ఒకసారి ఇంగ్లండ్‌ను సందర్శించారు.

విలేకరులు అడిగిన కొన్ని ప్రశ్నలకు జట్టు మేనేజర్ హాడ్లీ సమాధానమిస్తూ, కొలిన్, పోవార్డ్, విలియమ్, జార్విస్‌ల విషయంలో తాము ఎంతో ఆశలో వున్నామని, ఈ టెస్టులలో వారు తమ ప్రతిభను చూపడానికి అవకాశం ఏర్పడినదని భావిస్తున్నామనిలన్నారు.

జమైకా క్రికెట్

జమైకా, ఫిబ్రవరి 24 : ఆస్ట్రేలియా, జమైకాల మధ్య నిన్న ఇక్కడ ప్రారంభమైన క్రికెట్ పోటీలో ఆస్ట్రేలియాజట్టు టీ విరామ సమయానికి రెండు వికెట్ల నష్టానికి 251 పరుగులు చేసింది.

రాశీపూర్‌లో నెహ్రూ స్మారక వాలీబాల్ పోటీలు

హైదరాబాద్, ఫిబ్రవరి 24 : ఫిబ్రవరి 26 వ తేదీనుంచి ఇక్కడకు సమీపంలోని రాశీపూర్‌లో జరగనున్న అఖిల భారత నెహ్రూ స్మారక వాలీబాల్ పోటీలకు సన్నాహాలను ఏర్పాట్లను చేశారు. ఢిల్లీ, పంజాబ్, బీహార్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్‌ల నుంచి దాదాపు 30 జట్లు ఈ పోటీలో పాల్గొంటాయి.

సూజీపీఎ.లో బ్యాండ్ మింటన్

సూజీపీఎ, ఫిబ్రవరి 24: ఈ నెల 25వ తేదీనుంచి ఇక్కడ ప్రారంభం కావలసివున్న ఎం. ఖాజీసా హుస్సేన్ స్మారక బాల్‌బ్యాడ్మింటన్ పోటీలను త్రిశైల మహావిద్యాలయ ఉత్సవం సందర్భంగా మార్చి లోమొదట తేదీకి వాయిదావేశారు.

విజయవంతమైన 2వ వారం
ప్రజలు, పత్రికలచే ప్రశంసింపబడిన మేటిచిత్రం!

SAP
శ్రీనివాస్ ఆర్టు ప్రొడక్షన్స్ సమర్పించు....
మాంగల్యమే మగువ ధనం
(తెలుగు)
అపరాజిత రిలీజ్

ప్రజాలతీర్పు


VIJAYA PUBLICITIES

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna at the Andhra Patrika Press, Gandhi Nagar, Vijayawada-3. Editor : S. Sambhu Prasad. Phone : Vijayawada : 272 & 2660.